Regd. No: H/NL 18 ఏడ్రపతి 50 పైసలు శుక్రవారం 19-11-76


కాపర్ సల్ఫేట్
(బ్లూ కాపర్)
అమ్మకము మరియు వాడకందార్థము
సదవకాశము.
—తయారుచేయువారు—
జయలక్ష్మి కెమికల్స్
నవలక్ గార్డెన్స్, నెల్లూరు-524002
— ఫోన్లు —
ఫ్యా: 1046, రెసి: 887, షావ: 714

ప్రజాపక్షము

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

నెల్లూరు రంగమహల్‌లో
త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి
'బలే దొంగలు'
(కలర్)
—4 వ వారం—
కృష్ణ, నమ్రత
వేరొక ప్రదర్శన లేదన్న
ఈవారి ప్రత్యేకత.
రోజూ 3 ఆటలు ఆదివారం 4 ఆటలు



రైలు ప్రమాదస్థలం: ఎడమవైపు- మొట్టమొదటి గూడ్సును రెండవ గూడ్సు గుద్దుకోవడం. కుడివైపు- రెండవ గూడ్సును ప్యాసింజరు మోటుకోవడం.

విచిత్రము, విద్రూపమైన రైలుప్రమాదం!

బిట్రగుంటవద్ద మూడురైళ్లు గుద్దుకున్నాయి, 8 మంది మరణించారు!

కావలి-బిట్రగుంటనడుమ, బిట్రగుంటకు నాలుగుమైళ్ళదూరంలో, శ్రీ వెంకటేశ్వర పాలెం అనే చిన్న స్టేషన సమీపాన, 17 వేది రాత్రి ఏడిన్నర ప్రాంతాన, విద్రూపమైన రైలు ప్రమాదం జరిగింది అందులో ఎనిమిదిమంది అక్కడికక్కడే మరణించారు; 40 మంది గాయాలతో హాస్పిటల్ చేరారు. మరణించినవారి సంఖ్య తొమ్మిది అని మొదట తెలిసింది. దినపత్రికల్లోకూడా ఇలాగే వచ్చింది. కాని తీరావిచారిస్తే ఎనిమిది మంది అని తేలింది; అధికారికంగా ధృవపడిందికూడా.

ఇది ఒక్క రైలుప్రమాదంకాదు; రెండు గూడ్సులు, ఒక ప్యాసింజరు – మొత్తం మూడు రైళ్ళ మోరప్రమాదం. ఒక గూడ్సు ఆగివుండింది. వెనకనే మరొక గూడ్సువచ్చి దాన్ని గుద్దుకొన్నది. మరి కాసేపటికి వాటివెనకనే పార్సిల్ ప్యాసింజరు వచ్చి మోదుకొన్నది. మొదటి గూడ్సు బ్రేయిక్ బ్రేక్‌వ్యాగన్‌లో పడుకొనివుండిన ఏడుగురు ప్యాసెంజర్లో, నిద్రపోతుండిన డెబ్బాడ కొండయ్య (40) అనే ప్రయాణికుడు చనిపోయారు. గాయపడినవారు నెల్లూరు, కావలి, విజయవాడ హాస్పిటళ్ళలో కోలుకొంటున్నారు ఎవరికీ ప్రాణాపాయకరంగా లేదు.

మొదటి గూడ్సు బ్రేక్‌వ్యాన్ మరణించిన ఏడుగురు రైల్వే కూలిపనివారు. వారిలో ఆరుగురి శవాలను బంధువులకిచ్చారు; ఒక్కశవం మాత్రం ఇంకా ఇవ్వకుండా వుంది- 19 వేది మధ్యాహ్నందాకా. బయటపడిన అర్ధరాత్రి మృతులలో ఐదుగురుమాత్రం గుర్తుపెట్టారు. వారిపేర్లు: గార్డ పాటి ప్రసాద్ (బిట్రగుంట రైల్వే ఫోర్‌మ్యాన్ గాలయ్య కుమారుడు), ఎ పేరు (బిట్రగుంట గార్డు ఎ. కృష్ణమూర్తి కుమారుడు), పి. బాబు (తెనాలి రైలు గ్ ఫిట్టరు తమ్ముడు), నాగేశ్వరరావు (నెల్లూరు), పి. వెంకటేశ్వరరావు (నెల్లూరు). గుర్తుతెలియనివ్యక్తి ముగ్గురివాడు.

16 వేది రాత్రి పదిన తుఫానుగాలిలో కావలి, బిట్రగుంటమధ్య రైలుకమ్యూనికేషన్లు పూర్తిగానాశనంకాపోయాయి; రైళ్ళ రాకపోకల వర్తమానాలు అందే అవకాశమే లేకపోయింది. అందువల్ల గుడ్డి లెక్కగా ఇరవయ్యేసి నిమిషాల వ్యవధిలో ఒక్కొక్కరైలును వదల్తూవుండినారట కావలినుంది మొదట గూడ్సును వదిలారు. అది రాత్రి 9-30 గంటలప్పుడు శ్రీ వెంకటేశ్వరపాలెం ఔటర్ సిగ్నల్‌దాకావచ్చి, క్లియరెన్స్ ఇవ్వనందువల్ల, అక్కడ ఆగిపోయింది. తర్వాత ఇరవైనిముషాలకు కావలి స్టేషన్నుంది ఇంకోగూడ్సును విడుదలచేశారు. అదిరాతంరావడంకళ్ళుమూసుకొని మొదటిగూడ్సును గుద్దేసింది. గుద్దడమంటే అట్టా యిట్టాకాదు మొదటిగూడ్సు బ్రేక్‌వ్యాను, మరొక రెండుపెట్టెలు దగ్గరదగ్గర అయిపోయాయి; దీపలింజను భగభగ

—కొరవ 8 వ పేజీలో

రైల్వేబోర్డు ఛైర్మన్ రాక

రైల్వేబోర్డు ఛైర్మన్ శ్రీ టి పి. వారియర్, బోర్డుసభ్యుడు శ్రీ వి ఎం. కౌల్ తదితర ఉన్నతాధికారులు 19 వేది ఢిల్లీనుంది వచ్చారు; కావలి, నెల్లూరు హాస్పిటళ్ళలో వున్న క్షతగాత్రులను పలకరించారు. వారికి కావలసిన మందులు మాకులు సరఫరా చేస్తామని; రైల్వేకాలకరవున రూ 400 లు ఇస్తామని శ్రీ వారియర్ నెల్లూరులో చెప్పారు.



మృతులలో ఏడుమంది: మొదటి శవం దొంగలబండి ప్రయాణికుడు కొండయ్యది; మిగతా ఆరు శవాలు గూడ్సుబండిలో వుండిన రైల్వేకూలీలవి.

FOR SALE

An Ambassidor 1972 Model Car is available for sale in as is where is condition. For Details Please Contact:

Syndicate Bank,
District Development Office,
15/261, Brindavanam,
NELLORE.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా నేను, శ్రీమతి రావపూటి జమున భాగస్తులగా 1-10-71 నుండి "నెల్లూరు ఫ్యాన్ హౌస్" అను పేరుతో ట్రంకురోడ్డు, నెల్లూరు నందు వ్యాపారము చేయుచుంటిమి. సదరు సంస్థనుండి 1-4-75 తేది నుండి నేను భాగస్తునిగా విరమించుకొనినందున పై సంస్థ లావాదేవీలతో నేనుగాని నా ఆస్తులు గాని 1-4-75 తేది నుండి బాధ్యులముగాము

వసుమర్తి శ్రీరాములు

కందుకూరు సబార్డినేటు జడ్జికోర్టులో

E P No 9/76 O S No 35/71

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు —డిక్రీహోల్డరు

యర్రమోసు అంజయ్య వగైరాలు – జె డిలు

—వేలం ప్రకటన—

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారి యెదుట తే 21-1-1977 ది ఉదయం 11 గంటల నుండి బహిరంగ వేలము జరుపబడును.

— షెడ్యూలు —

1) ప్రకాశంజిల్లా, కందుకూరుతాలూకా పాలేటిపాడు గ్రామంలో సర్వేనెం 238-1 య 1-25 సెంట్లు; సర్వే నెం 237-2 రు య 0-31 సెంట్లు మెట్టభూమికి హద్దులు— [తూ-ద] ఆజరస్తు, [ప] యం వెంకట సుబ్బయ్య వగైరాలు [ఉ] ఎ అంకమ్మ వగైరాలు. కల్లు- య 1-56 సెంట్లు లేక 0.631 హెక్టారులు. వారి క్రయం రు 1500 అమీనా క్రయం రు 6240 లు

షరా. ఈ ఐటములోని సర్వే నెం 238-1 లోని య 1-25 ట్ల భూమిని యర్రమోసు అంజయ్య 5-12-70 తేదిన తన జీవనాంశపు హక్కును నిలుపుకొని, Vested remainder ను 5-12-70 తేదిన యర్రమోసు వెంకటేశ్వర్లుకు దాన పత్రం వ్రాసియిచ్చినారు. సదరు ప్రతివాదికి అడుమానం పెట్టిన దర్మిలా అయినందున వాదిని బద్ధపరచజాలదు

2) డిటో గ్రామంలో సర్వేనెం 237-2 య 2-34 సెంట్లు లేక 0 946 హెక్టారులు వాది క్రయం రూ 4000, అమీనా క్రయం రూ 9360 లు [తూ] యజా. ముత్యాలు, [ద] యర్రమోసు అంజయ్య, [ప] బి వెంకయ్య వగయిరాలు.

3) డిటో గ్రామంలో సర్వేనెం 273-1 య 4-13 ట్లు లేక 1.671 హెక్టారులు వాది క్రయం రూ 6000, అమీనా క్రయం రూ 18,585 లు.

షరా: ఇందులో య 1-56 సెంట్లను యర్రమోసు అంజయ్య తన 3 వ కుమార్తె యాశ్వారమ్మకు 20-7-71 తేదిన సెటిల్మెంటు పత్రం వ్రాసియిచ్చినాడు మరియు 5-12-70 తేదిన యర్రమోసు అంజయ్య యీ భూమిలో య 0-95 సెంట్లను తన కుమారుడు వెంకటేశ్వర్లుకు తన జీవనాంశపు హక్కును నిల్పుకొని దాన పత్రం వ్రాసియిచ్చినాడు. సదరు రెండు పత్రములున్నూ వాదికి అడుమానంపెట్టిన దర్మిలా అయినందున అవి వాదినిబద్ధపరచజాలవు.

—కె. సత్యనారాయణ, వాది అడ్వొకేటు

జర్నలిజం

శ్రీ నళ కార్తీక బహుళ త్రయోదశి
19-11-1976 శుక్రవారం

ఇందిరాగాంధి

ఈరోజు (19 తేది) ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినోత్సవం. ఈ ఉత్సవాన్ని ఆమె రాజధాని నగరంలో జరుపుకోవడంలేదు, జరుపుకోనివ్వడంలేదు; ఆమె ఈరోజు అస్సాం రాష్ట్రంలో ఎక్కడో అజ్ఞాతంగా గిరిజనుల మధ్య గడపుతున్నది. జన్మదినోత్సవం పట్ల ఆమెకు ఎన్నడూ మోజులేదు. ప్రతి యేటు ఆమె తన జన్మదినాన్ని ఢిల్లీకి దూరంగా ఏదైనా విశ్రాంతి కేంద్రంలో గడపుతుంది. అభిమానులకు, భక్తులకు అభినందించే అవకాశం యివ్వదు; కనీసం ఒక పుష్పగుచ్ఛం సమర్పించుకనే అస్కారమైనా కల్గించదు అధికారంలో వున్నారు, అందునా ఎదురులేని అధికారాన్ని నెరపువారు అనుసరించవలసిన ఆదర్శ సంప్రదాయం యిది.

ఇందిరాగాంధీకి ఆమె తండ్రి జవహర్లాల్ పెట్టుకున్న ముద్దుపేరు ఇందిరా ప్రియదర్శిని. ఆమె అందరికీ ప్రియదర్శిని గాదు. కొందరికి అర్జునపరాయణి, మరికొందరికి అతిభయంకరి. తండ్రిదాటున వున్నపుడు ఆమె శక్తిసామర్థ్యాలు, ప్రజ్ఞాపాటవాలు, రాజకీయ వైదుష్యాలు వెల్లడి కాలేదు. ఆమె విశిష్ట వ్యక్తిత్వము, విరాట్‌రూపంకూడా బయటపడలేదు కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కేరళ కమ్యూనిస్టు పాలనను అంతం చేయడంలో, బొంబాయిని భాషా ప్రయుక్తంగా విభజించడంలో ఆమె స్వతంత్ర ధోరణి, సడలింపులేని పట్టుదల వ్యక్తమైనా, యింత పెద్ద దేశాన్ని పాలించగల, శాసించగల శక్తి సామర్థ్యాలు ఆమెలో దాగివున్నాయం ఎవ్వరూ వూహించలేకపోయారు. ఇందిరాగాంధీలోని ఈ అతీతశక్తులను గ్రహించగలిగినందువల్లనే కామరాజ్ ఆమెను పట్టుదలగా ప్రధానిత్వానికి ఎన్నిక చేయించాడేమో తెలియదు. ఏమైతేనేమి, ఆమె తన నాయకత్వ లక్షణాలను నిర్ద్వంద్వంగా నిరూపించుకున్నది; దేశానికి తగిన సమయంలో నాయకురాలనిపించుకున్నది. అందుకే ఈ జన్మదిన సందర్భంలో ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము; ఆమె నాయకత్వానికి జేజేలు చెప్తున్నాము

ఇందిరాగాంధీ ప్రధాని కావడానికి నెహ్రూ పేరు వుపయోగపడి వుండవచ్చు, లాభించివుండవచ్చు కాని ప్రధానిత్వం నెరవడానికిమాత్రం ఆమె తండ్రి పేరును పూతగా చేసుకోలేదు; చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోలేదు; యింగువ కట్టినగుడ్డకాలేదు. ఆమె విజయాలుకాని, విఫలాలుకాని అన్నీ ఆమె స్వంతమే. విఫలాలని మాటవరుసకు అనడమేకాని, తన పదేళ్ళ నాయకత్వంలో ఆమె విజయాన్ని తప్ప విఫలత నెరుగదు. కాంగ్రెస్ చీలిక, ప్రెసిడెంటుగా గిరిగారి ఎన్నిక మొదలు, నేటి ఎమర్జెన్సీ వరకు ప్రతి సందర్భంలో ఆమె విజయపతాక రెపరెపలాడిందేకాని, ఓటమి ఎదురు కాలేదు. ఆమెది జయావహమైన నాయకత్వం, దిగ్విజయమైన నేతృత్వం. పదిహేనేళ్ళ అవిచ్ఛిన్నమైన తన పరిపాలనలో జవహర్లాల్ నెహ్రూకూడా యింతటి విజయ పరంపరలను అనుభవించలేదేమోనని పిస్తుంది నెహ్రూ అఖండమేధావి, అద్వితీయమైన భావుకుడు, అపూర్వమైన ఆదర్శవాది. కాని ఇందిరాగాంధీ కేవలంవాస్తవికదృక్పథం, వజ్రసంకల్పం, నిర్భయహృదయాలతో అధికారాన్ని, ప్రజల హృదయాలను సడలకుండా పట్టుకోగలిగింది; ఆజేయురాలనిపించుకోగలిగింది. ఇందిరాగాంధీని తండ్రిని మరిపించిన తనయ అని పేర్కొనడం సముచితంగా వుంటుంది.

ఇందిరాగాంధీ ప్రధానిత్వానికి మాన్యత, జనరంజకతకూర్చిన అంశాలు ముఖ్యంగా రెండు పేర్కొనదగివుంటాయి. ఆమె దేశకీర్తిని, దేశగౌరవాన్ని యినుమడింపజేసింది; ఇండియా అంటే పగరుల గుండెలో బెదురుపుట్టేట్లు చేసింది. పాకిస్తాన్ ను రెండుముక్కలు జేసి, బాంగ్లాదేశ్‌ను అవతరింపజేసి, పాకిస్థాన్‌కు గర్వభంగం గావించడం ఒక్క ఇందిరాగాంధీకే సాధ్యమైంది. ప్రతిపక్షీయుల పితూరీలతో, అరాచకంపాలై అన్యాయమై పోతుండిన దేశాన్ని ఎమర్జెన్సీతో దారికితెచ్చి, క్రమశిక్షణను పాటింపజేసి, అభివృద్ధిమార్గంవైపు పురోగమింపజేసి, దేశ ఐక్యతను, శాంతిని కాపాడగలగడంకూడా ఆమెకే సాధ్యమైంది.

ఎమర్జెన్సీ ప్రకటించడం ఆమె ధైర్యసాహసాలకు చిహ్నమైతే, దాన్ని నిరంతరంగా సమర్థించడం అనితరసాధ్యమైన ఆమె సమర్థతకు నిదర్శనం ఎమర్జెన్సీ ప్రకటింపబడినప్పుడు దాని పరిణామాలనుగూర్చి పరిస్థితులను గూర్చి భయసందేహాలు కలిగాయి. దేశంలో నిరంకుశత, నిష్క్రియత, నిస్తేజం తాండవిస్తాయేమోననే అనుమానం కలిగింది కాని అవన్నీ కేవలం అపోహలేనని ఆమె రుజువుచేసింది. అత్యయిక పరిస్థితిని ఆమె స్వీయ అధికార ప్రతిష్ఠకే కాకుండా, సామాన్యజన సంక్షేమానికి సద్వినియోగం చేస్తున్నది. స్వాతంత్ర్యపు ఫలితాలను పేదసాదకు అందజేయడానికి అవిశ్రాంతంగా నిరంతరంగా కృషిచేస్తున్నది. దేశంలో తలెత్తిన అన్ని దుష్టశక్తులను, దుర్మార్గాలను అణిచివేయడానికి అత్యయిక పరిస్థితిని వినియోగిస్తున్నది. సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దేశ సుస్థిరతకు అత్యయిక పరిస్థితిని దోహదమొనరిస్తున్నది ఒక్కమాటలో చెప్పాలంటే, ఎమర్జెన్సీతో దేశం రూపురేఖలను, గమన గమ్యాలను మార్చివేసింది, దేశాన్ని జనజీవితాన్ని చైతన్యవంతంగావించింది. అందువల్లనే ప్రజల విముఖతకు, వ్యతిరేకతకు గురికావలసిన అత్యయిక పరిస్థితి ప్రజల ఆమోదానికి సమ్మోదానికి అత్యంతంగా పాత్రమైంది. ప్రధాని ఇందిరాగాంధీ దేశాన్ని రక్షించింది అనే అభిప్రాయాన్ని ఎమర్జెన్సీ గాఢంగా కల్గించింది. రాజ్యాంగాన్ని సవరించినా, ఎన్నికలను వాయిదా వేసినా ప్రజలు ఆమోదిస్తారంటే, వారి విశ్వాసాన్ని ప్రధాని అంతగా చూరగొనడమే కారణం.

ప్రజల మనస్తత్వాన్ని యింతగా ఎరిగి, వారి హృదయాలమీద యింతగా చెరగని ముద్రవేసి, వారిని యింత వెర్రి అభిమాన బంధాలతో కట్టివేసుకో గలిగిన భారత ప్రధాని నభూతోనభవిష్యతి అనిపిస్తుంది. ఆ పేద ప్రజల ప్రధాని ఇందిరాగాంధీకి మరొకమారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

హత్యా? ఆత్మహత్యా? ప్రమాదవు చావా? ఏమిటి?

కోనంగుంటచెరువులో కామకూరు పట్టభద్రురాలైన యువతిశవం

వెంకటగిరి తాలూకా కోనంగుంటచెరువు నీటిదరిన ఒక యువతిశవం పడివుండడం చూచి కొంతమంది మునసబుకు చెప్పగా, మునసబు రిపోర్టుపై వెంకటగిరి పోలీస్ 12 తేదివచ్చి ఆశవాన్ని పరీక్షనిమిత్తం వెంకటగిరి ఆస్పత్రికి పంపారు. శవం కుళ్లిపోయివున్నందువల్ల బయట దెబ్బలు గాయాలు తెలుసుకొనే వీలులేదని, కెమికల్ పరీక్షలో చావుకారణం తేలవలసిందేనని అంటున్నారు.

ఆ శవం కామకూరువాసి శ్రీ కాసరం రాగయ్య కుమార్తె కొండమ్మదని (23) గుర్తించబడింది. ఈమె అవివాహిత; బి. యస్‌సి పాసై, నెల్లూరులో తన పెదతల్లి యింటివద్దవుండి ట్యూషన్లు చెప్పుకుంటున్నదని; 8 తేది తనతండ్రిని చూడడానికని స్వగ్రామం బయలుదేరి నాయుడుపేట-వెంకటగిరి బస్సులో గొల్లగుంటవద్దదిగి, కామకూరుకు ఒంటరిగా కాలినడకన బయలుదేరిందని, పూటకి లేకుండానే ఈగతిపట్టిందని తెలుస్తున్నది. 8 తేది సాయంత్రం గొల్లగుంటనుండి ఆమె బయలుదేరడం చూదారు; తిరిగా 11 తేది ఆమె శవాన్ని చూదారు. ఆడా స్వభావమేమిటో వూహించడంలేదు దొంగతనం కొరకు జరిగిన హత్య అనుకోడానికి వీల్లేదు; పోగొట్టుకుండిన నగలు, రిస్టువాచి అట్లనే వుండినాయి. ఆత్మహత్య అనుకోడానికి, ఆమెనీళ్ళలో మునిగిపోలేదు. ఆమెశవం నీటిదరిన వుండింది. ప్రమాదవుచావుకూ అవకాశంలేదు. మానవ శంగ ప్రయత్నంలో జరిగిన హత్య అని వూహించడానికి, అపూర్వ అంతమాత్రపువాళ్ళు లేరు అంటారు. మరి ఆమె ప్రయాణాన్ని, వొంటరితనాన్ని గమనిస్తూ ఎవరైనా వెంబడించారా అనుకోడానికి, ఆధారాలు లేవు. మొత్తానికి ఈమె చావు విచిత్రంగావుంది. వెంకటగిరి యస్ ఐ. శ్రీ సి. ఆర్ మోహనరావు శ్రద్ధగా దర్యాప్తుచేస్తున్నారు.

— కొలను 7 వ పేజీలో

జిల్లావార్తలు



కీ॥ శే॥ కోడూరు అయ్యపరెడ్డిగారి

ద్వివార్షిక శ్రద్ధాంజలి

మరణము : 22-11-1974

అమరలోకముజేరి ద్వివార్షికములయ్యె
మముబిడిచి నీవెళ్ళి నిన్నమొన్నగయుంటె
మముచూడు చల్లగా నీ ఆత్మశాంతిగా
మమ్ము విడనాడక మళ్ళిరావయ్యా.

నీ ఆత్మశాంతికి ఎదురుతెన్నులచూచు

భార్య, పుత్రులు, పుత్రికలు, సోదరసోదరులు, బంధుమిత్రులు.

ఇట్లు,
కోడూరు సోమశేఖర రెడ్డి.
చిన్నచెరుకూరు

ఎన్నికలు-
ప్రధాని నిర్ణయానికొచ్చేలోగా జరగవలసిన తతంగం వున్నది!

ఎన్నికలెప్పుడు అని కొందరంటున్నారు. కాకిగాద్వేనా, గుర్తుకొచ్చేనా ఎన్నికలెందుకు అని మరి కొందరంటున్నారు. కాని, అసలు సంగతి ఎవరూ పట్టించుకోవడంలేదు.

అదేమిటంటే ఎన్నికలు ఏ విధంగా

□□ చుండి జగన్నాథం □□

జరగాలి అనేప్రశ్న. కులము, వంశబలం, ధనము- వీటితో నిమిత్తం లేకుండా జరిగే ఎన్నికలే ఎన్నికలు.

అటువంటి ఎన్నికల ద్వారానే దేశానికి సరియైన పరిపాలన వస్తుంది. దారిద్ర్య నిర్మూలనం, సమసమాజ నిర్మాణం ఆ పరిపాలన ఆదర్శాలుగావు, కర్తవ్యాలు.

ఎన్నికలు మళ్ళీ జరిగేలోపల పార్టీలన్నీ కలిసి ఆ కర్తవ్యాల దృష్ట్యా పరస్పరం చర్చించుకుని కొన్ని ఒప్పందాలకు రావలెను. రాజకీయ పక్షాలు తాము కులతత్వము కాలు కావని రుజువుపరచుకునే నిమిత్తం, మొట్టమొదట ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలో కుల ప్రభావాన్ని తొలగించే పద్ధతిపై ఒప్పందానికి రావలెను. ఏ నియోజకవర్గంలో ఏ కులం అధిక సంఖ్యలో వుంటే ఆ కులంనుండి అభ్యర్థిని ఎంపిక చేయరాదు. వారిలో యోగ్యులైన అభ్యర్థులు వుంటే వరొక నియోజకవర్గంలో వారికి కుల అప్రసక్తంగా వున్న చోట వారికి వ్యతిరేకులుగా నిచ్చే అవకాశమియ్యవలెను.

కలిగియుండి పెత్తనాలకన్నా మించిన పదవి గలవారిని ఏ పక్షమూ ఏ నియోజకవర్గంలోనూ ఎంపిక చేయరాదు. అట్టి ఒప్పందం చాల అవసరం.

ఇక ధనాఢ్యులైనవారు చందాలు, ఆశీర్వాదాలు బహిరంగంగా తమకిష్టం వచ్చిన పక్షాలకు ఇవ్వనియ్యండి. ఎక్కడో చెదురుగా తప్ప (దానికి ప్రబలమైన హేతువు లుండవలెను) ధనాఢ్యులుగానీ, ధనాఢ్యుల కుటుంబాలవారుగానీ అభ్యర్థులు కారాదు. పేదలు, నిరుపేదలు, మధ్యతరగతిలోని చిన్న, కొంచెం పెద్ద విభాగాల వరకు ఎంపికల రంగం పరిమితం కావలెను. లేకుంటే, వోట్లు కొనే వారు, రాజ్యాన్ని, దేశాన్ని సునాయాసంగా కొనేస్తారు.

దీనిమీద విస్తృతమైన చర్చ జరిగి, ఒప్పందాలు కాగానే, శుభస్య శీఘ్రం ఎన్నికలు పెట్టడం ఉత్తమం.

కదానికి, సంవత్సరం దాటకముందే. ప్రధానమంత్రి తల్చుకుంటే ఎన్నికలు రాగలవని గోఖలే అన్నారు.

ఆ తలంపు ఆమెకు కలగే ముందుగా, మేము పైన సూచించిన తతంగమంతా పూర్తి కావలెను.

పరిపాలకులు-ప్రతిపక్షాలు వాద వివాదాలలోనుండి ఎన్నికల విషయాన్ని వెలువరిచి తీసుకురావలసిన అవసరం, సమయం వచ్చింది. ఆలోచనా పరులైనవారు ఆలోచించండి.

——

ఉన్నాలరాయి-

- ★ సారాయి అంగళ్లకు 'గవర్నమెంటు' అనేమాటైనా తొలగించండి!
- ★ పేదవారి యిండ్లు వరదపాలు- ప్రభుత్వ సాయం సారాయిపాలు!
- ★ ముసలి ముతకకుకూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు!

"ప్రభుత్వసారాయి"

"గవర్నమెంటు సారాయి దుకాణం"

ఏ వూరికిపోయినా, ఏ పల్లెకుపోయినా మొట్టమొదటగాదర్శనమిచ్చేవి ఈ బోర్డులు. ఎర్రత్రికోణాలు ఎక్కడోగాని కనపడవు; ఈ ఎర్రబోర్డులు మాత్రం సర్వవ్యాప్తం! వీటిని చూస్తుంటే జుగుప్స కలుగుతుంది.

మద్యనిషేధానికి ముందుకూడా లైసెన్సులు పొందిన కల్లు, సారాయి దుకాణా

యథార్థవాది

లుండేవి. అవి ఎక్కడో ఏ మూలో ఎవ్వరికీ కనపడకుండా సిగ్గుతో దాగివున్నట్టుగా వుండేవి. త్రాగుబోతులకు మాత్రమే వాటి వునికి తెలిసేది. ఇప్పుడట్లాకాదు. సగర్వంగా తలెత్తుకొని పదిమందిలో తిరగ గలిగిన సాంఘిక స్థాయివున్నట్లుగా వూరు గెమిడిలోనే సాక్షాత్కరిస్తున్నాయి; టవునులలో పరే వీధివీధిన గొందిగొందిన నాగరికులైన పెద్దమనుషుల మద్యపు దుకాణాలు, ఈ ఎర్ర విలాసపు బోర్డులు వెలిసున్నాయనుకోండి!

సారాయి త్రాగితేత్రాగారు; ప్రభుత్వం త్రాగిస్తున్నదంటే, అందునా గాంధీజీ పేరు రామస్మరణగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వాలు, ఖద్దరు ప్రభువులు త్రాగిస్తున్నారంటే హృదయం చివుక్కుమంటుంది. ప్రభుత్వసారాయి అంగడి అంటే; కాపుడు సారాయికాదు, ప్రభుత్వం సరఫరాచేసే సారాయి అని అర్థం కావచ్చు; కాని ఆ బోర్డుమాత్రం ఆ అర్థాన్ని సూచించదు; ప్రభుత్వమే అంగళ్ళు పెట్టి నడుపుతున్నదనే భావం కలుగుతుంది. అంటే త్రాగుడు మానమని ఏ కాంగ్రెస్‌వాదులైతే ప్రబోధం చేశారో, ఏ కాంగ్రెస్ అయితే అందుకోసం ఒక సత్యాగ్రహమే నడిపిందో, ఏకాంగ్రెస్ వాదులైతే కల్లు సారాయి అంగళ్ళముందు పికెటింగ్ చేశారో, ఏ వున్నతాశయం కోసమైతే ఎంతమంది కాంగ్రెస్‌వాదులు జైళ్లకు పోయారో, ఆ కాంగ్రెసే తనపేరుమీదుగా సారాయి వ్యాపారం చేస్తున్నదన్నమాట. ఎంత దౌర్భాగ్యం! ఎంత దిగజారుడు!!

గాంధీజీయే వుండివుంటే ఈపాపకార్యాన్ని సహించలేక వుసురుపోసుకొని చచ్చి వుండేవాడు; కనీసం కాంగ్రెస్‌వాళ్ళు ఈ నీతిమాలిన పనిని మాన్పించడానికి ప్రాయోపవేశానికైనా పూనుకొని వుండేవాడు! కల్లు సత్యాగ్రహంలో, కల్లంగళ్ళ పికెటింగుల్లో పాల్గొని జైలుకుపోయిన దేశభక్తులెందరో సజీవులుగా వున్నారు. ఈ 'ప్రభుత్వసారాయి అంగళ్ళ' బోర్డులను చూస్తే వాళ్ళ హృదయాలెంతగా కుందిపోతున్నాయో తెలియదుకాని, ఆ జాతీయోద్యమ కొనసాగాలలు పీల్చే మహద్భాగ్యం కల్గిన ఈ 'యథార్థవాది'వంటివారికే ఆ బోర్డులు ఎక్కిరిస్తున్నట్టుంటాయి!

అయ్యా, కాంగ్రెస్ ప్రభుత్వాధినేతల్లారా! మీరు కల్లు సారాయిలను నిషేధించకపోతేపోయారు, పేదసాదను వుద్ధరించకపోతేపోయారు, ఆ సారాయిబోర్డుల్లో 'ప్రభుత్వ' అనే మాటనైనా తొలగింపచేయండి; పదివుకాపాడండి!

* * *

త్రాగుడు మరీ విపరీతమైపోయింది. పేదసాదల్లో విచ్చలవిడి అయిపోయింది. రోజుకు పదిరూపాయలు సంపాదించినా, కూటికి గుడ్డకు గతిలేక, పస్తులుంటూ నగంమానాన్నికూడా దాచుకోడానికి గుడ్డలేక నికృష్టజీవితాలను అనుభవిస్తున్నారు. కొట్లాటలు, దొంగతనాలు నిత్య వ్యవహారాలైపోయాయి. త్రాగి, వొళ్లుతెలియక ఎక్కడంటే అక్కడ పడ్డిన శవాలవలె పడివుంటున్నారు. పిల్లలు, స్త్రీలుకూడా ఈ దుర్వ్యసనానికి దాసులైనారు. గాంధీయుగపు తొలిరోజుల్లో, త్రాగుడుకు వ్యతిరేకంగా ప్రచారము ప్రబోధము జరుగుతుండినరోజుల్లో ఎటువంటి వాతావరణం వుండేదో, ఎటువంటి దృశ్యాలు కనబడుతుండినవో ఈనాడు అవే ప్రత్యక్షమవుతున్నాయి. త్రాగుడువల్ల పేదవాళ్ళు ఆర్థికంగా చితికిపోతుంటే, పెద్దవాళ్ళు నైతికంగా పతనమైపోతున్నారు. తప్పుండే పెద్దవాళ్ళకు ఏమిచేసినా యిబ్బందిలేదు; కాని ఆ సంపన్నులలోకూడా యువతరం నాశనమైపోతున్నది; మధ్యతరగతివాళ్ళు క్రమంగా త్రాగుడుకు దాసులైపోతున్నారు, విద్యార్థులుసైతం ఈవిషవలయంలో చిక్కుకుంటున్నారు. ఈ స్థితి కలవరం కల్గిస్తున్నది, హృదయవిదారకంగా తయారవుతున్నది.

త్రాగుడు పేదవారిని ఎంతగా దిగజార్చి వేసిందంటే, వరదలకు ఇల్లు వాకిలి సర్వస్వంపోయి, ఎవరైనా పోస్తే తప్ప

—కొరవ 6 వ పేజీలో



ప్రధానికి జన్మదిన జేజేలు
(ఇందిరాగాంధీ 59 వ జన్మదినోత్సవం నేడే)

బాలాజీనగర్ కాదు- బజీద్ నగర్!

పుట్టిన శిశువులకు, కట్టిన నగరాలకు మన పెద్దలు సదుద్దేశంతోనే నామకరణాలు చేస్తుంటారు. ఐతే పెద్దలు పెట్టిన పేర్లను వనిగట్టుకొని నిలబెట్టి తీరాలని కానీ సార్థకం చెయ్యాలనికానీ రూలెక్కడుంది? ఎవరి బుద్ధికి తోచినట్టు వారు పేర్లు పెడ్తుంటారు; అంతమాత్రాన అవి ఆ నామధేయుల బుద్ధులను, రాతలను మార్చలేవుకదా? సుందరరావును పగలు చూస్తే రాత్రి నిద్రపట్టదు; సుశీల లాడ్జి విలాసినిగా విలసిల్లుతుంటుంది; కోటీశ్వరరావు జోలీశ్వరరావుగా బజార్లు సర్వే చేస్తుంటాడు; సరస్వతీదేవికి పొట్టపొడిచినా అక్షరమ్ముక్క కనబడదు. అందుకేనేమో గురజాడవారు ముందే జాగ్రత్తపడి, మనుషుల గుణగణాలకు తగినట్టు పేర్లు పెట్టుకున్నారు—'కన్యాశుల్కం'లో!

ఇంతకూ చెప్పొచ్చేదేమిటంటే—మనుషులే కాదు, మనుషులు రూపొందించే

> ఆ నగర పౌరులకు
> ఎంతకాలం
> ఈ మురికి జీవితం?

ఊళ్ళుకూడా ఒక్కోసారి నిరర్థక నామధేయాలవుతుంటాయి. మద్రాసులో త్రాడు ఉంది చూడండి; అంత అనుకైన వీధి

—కొరవ 6 వ పేజీలో

రైతుల సౌకర్యార్థం

నెల్లూరుజిల్లా ఆత్మకూరులో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వారి

వ్యవసాయాభివృద్ధి కార్యాలయం

1976 నవంబరు 19 తేది

మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారిచే

ప్రారంభోత్సవం గావించబడును.

ఈ బ్యాంకిలో అన్నిరకములైన వ్యవసాయ బ్యాంకింగ్ వ్యవహారములు జరుపబడును.

సేవకొరకు — స్టేట్ బ్యాంక్

చీడల నిరోధక పథకం-

ఇది అమలు జరిగితే ఖర్చు తగ్గుతుంది, పంట పెరుగుతుంది, చెడ్డ తొలగుతుంది!

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కేరళ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో భారతవ్యవసాయ పరిశోధనా మండలి చీడలను నిరోధించుటకు క్రియాత్మక పరిశోధనా పథకాన్ని చేపట్టింది.

ఐదవ ప్రణాళిక కాలంలో ఈ పథకానికి 61 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. చీడలను అరికట్టుటలో వివిధ రకాల పద్ధతులను జతచేసి, వరిపంట విషయంలో చీడలను పూర్తిగా అరికట్టుటకు తగిన కృషి కొనసాగించబడుతుంది.

ఖర్చులో 75 శాతం పొదుపు

వరిపంట విషయంలో ఈ సమన్వయాకృత పద్ధతిని అవలంబించినట్లయితే చీడల నివారణకు ఉపయోగించే రసాయనిక ఔషధాల ఖర్చులో దాదాపు 75 శాతం వరకూ పొదుపు చేయవచ్చునని భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టరు జనరల్ డాక్టర్ ఎమ్. ఎస్. స్వామినాథన్ చెప్పారు.

ఇదివరకు చీడల నివారణకు అవలంబించే పద్ధతిలో ఉపయోగించే రసాయనిక ఔషధాలను ఎక్కువగా విదేశములనుండి దిగుమతి చేసుకోవలసివచ్చేది. అంతేకాక ఎక్కువ పంటనిచ్చే కొత్త వరిరకాలను ప్రవేశపెట్టినకొద్దీ ఈ మందుల ఉత్పత్తిని కూడా పెంచవలసి వస్తూంది.



కొత్తపద్ధతిద్వారా ఆరోగ్యరక్షణ

ఈకొత్తపద్ధతివల్ల రసాయనిక ఔషధముల వాడకంకూడా బాగా తగ్గుతుంది దీని ద్వారా వరిపంటకు వచ్చే చీడల ప్రమాదం తగ్గటయేగాక, ధాన్యపు దిగుబడి ఎక్కువౌతుందని కటక్‌లోని కేంద్ర పరిశోధనా కేంద్రంలో జరిపిన పరిశీలనద్వారా తేలింది. ఈకొత్తపద్ధతిలో చీడలకు శత్రువులైన కీటకాలను ఉపయోగించుట, చేతితో తొలగించుట, యంత్ర సహాయంతో చీడలను తొలగించుట, రసాయనేతర పదార్థాలను ఉపయోగించుట జరుగుతుంది. వీటితోడు స్వల్పంగా క్రిమినాశక ఔషధాలను ఉపయోగించడం కూడా జరుగుతుంది.

ఈ కొత్త పద్ధతివల్ల రసాయనిక ఔషధాలను ఎక్కువగా ఉపయోగించుటవల్ల కలిగే ఆరోగ్యభంగకరమైన పరిణామాలు తగ్గిపోతాయి. చీడలను తట్టుకునే కొత్త వరి రకాలను ప్రవేశపెట్టుటద్వారా కూడా ఈరసాయనిక ఔషధాల ప్రయోగం తగ్గుతుంది ప్రస్తుతం మనదేశంలో 'గాల్ మిడ్జ్' దాడికి తట్టుకొనగలిగే వరిరకాలు విశేష వ్యాప్తిలోనికి వస్తున్నాయి.

సమన్వయాకృత పద్ధతి

గతయిన కొద్దిసంవత్సరాలలో పంటచీడలను అరికట్టుటకు అవలంబించవలసిన సమన్వయాకృత పద్ధతిని కటక్‌లోని కేంద్ర వరి పరిశోధనాకేంద్రంలో విపులంగా పరిశీలించడం జరిగింది.

ఈపద్ధతిప్రకారం ఒక రుతువులో ఎక్కువగా దాడిచేసే చీడలకు తట్టుకొనగలిగే వరిరకాన్ని పండించడం, సాధారణంగా వరిపంటను ముమ్మరంగా చీడలు దాడిచేసే సమయంలో ఒకేపర్యాయం

— తరువాయి 7 వ పేజీలో

రసాయనిక ఎరువులను లాభదాయకంగా ఎట్లా వుపయోగించాలి?

దేశములోని వివిధప్రాంతముల వ్యవసాయ-వాతావరణ పరిస్థితుల ననుసరించి ఆ ప్రత్యేకప్రాంతమునకు తగిన ఎరువును తగిన మోతాదులో ఉపయోగించినట్లయితే ఉపయోగించే ఎరువు వృథాకాకుండా ఎంతో సొమ్ము ఆదాచేయవచ్చునని వ్యవసాయ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ద్వారా నిరూపించబడినది.

ఏవిధముగా ఎప్పుడు ఎంత ఎరువును వేయాలి?

ఉపయోగించే ఎరువు మోతాదులు మాత్రమేకాక, ఎంత లోతులో ఏపద్ధతిలో ఎరువును వేయవలెనన్నదికూడా ముఖ్యమే. అంతేకాక ఏ సమయములో ఎరువును వేయాలి అన్నదికూడా ముఖ్యమే. ఉదాహరణకు నీటిముంపునకు గురిఅయ్యే వరిరకములకు అమ్మోనియం సల్ఫేటు, యూరియావంటి నత్రజని ఎరువులను ఉపయోగించాలి. నైట్రేట్లు వుండే నత్రజని ఎరువులను ఉపయోగించరాదు.

ఖరీఫ్ భూములలోను, దక్షిణ భారత దేశములోని తేయాకు తోటలకు అమ్మోనియం సల్ఫేటును ఉపయోగించుట మంచిది.

ఐ. సి. ఎ. ఆర్.

మెట్టప్రాంతములకు

మెట్టప్రాంతములలో మామూలుగావేసే ఎరువులకుతోడుగా మొక్కలపైన ఎరువును పిచికారీచేసేపద్ధతివలన మంచిఫలితములు లభించుతాయి ఇటువంటి ప్రాంతములలో ఎరువునువేసితరువాత భారీయెత్తున నీరు పెట్టేపద్ధతి మంచిదికాదు.

నీటిముంపు ప్రాంతములకు

నీటిముంపునకు గురిఅయ్యే వరిచేలకు నత్రజని ఎరువును నేలమట్టమునకు రెండు మూడు సెంటీమీటర్ల లోపులోనే నేలలో బాగాకలియునట్లు వేసినట్లయితే మంచి ఫలితములు లభించుతాయి యూరియాను ఎరువుగా ఉపయోగించునప్పుడు యూరియా ఒకభాగము, తడిమన్ను ఆరు భాగములు వుండునట్లు కలియపెట్టి దీనిని రెండురోజులపాటు నిలువవుంచి, వరిచేనుకు వేసినట్లయితే నత్రజని బాగాలభించుతుంది

ఎంతలోతులో ఎరువును వేయాలి?

ఫిలిప్పైన్సులోని అంతర్జాతీయ వరి పరిశోధనా కేంద్రములో రూపొందించినట్లు ఎరువును మట్టితోకలిపి, ఉండలుగా చేసి, ఈ ఉండలను రెండు, మూడు సెంటీమీటర్ల లోతుకు మించకుండా పైపైనే అమర్చినట్లయితే మంచిఫలితము లభించినట్లు తేలింది. అయితే, ఈ పద్ధతిలో వరినారును వరుసలుగా నాటాలి అంతేకాక, ఈ పద్ధతికి ఎక్కువ పనివారల అవసరము వుంటుంది.

మొక్కలు ఎదిగినకొలదీ ఎక్కువ మోతాదులో నత్రజనిని తీసుకొనుటచే వాటిపెరుగుదల ననుసరించి నత్రజని సరఫరాకూడా ఎక్కువచేసేపద్ధతిని అవలంబించినట్లయితే, ఎరువు వృథాకాకుండా సద్వినియోగము జరుగుతుంది.

సాధారణముగా మెట్టప్రాంతములలో పంటకువేసిన నత్రజని ఎరువులో 50 నుండి 60 శాతము ఎరువుమాత్రమే పంటకు

— తరువాయి 7 వ పేజీలో

WANTED

A Fitter with minimum 7 years experience in the handling of sophisticated parts. Additional experience as Turner preferred

Age : Below 35 years.
Decent salary offered
Apply Before to 26—11—76

The Deputy Managing Director
INDO NATIONAL LIMITED
Andhra Kesari Nagar,
NELLORE-4 (A P.)

అరుణకుమారి

నెల్లూరు సైన్స్‌క్లబ్ వైజ్ఞానిక రంగానికందించిన మరొక విదుషీమణి

"They also serve who only stand and wait'

—అని అన్నారు మిల్టన్ మహాశయుడు ఎవర్ని ఉద్దేశించి ఎందుకోసం అన్నారో అటుంచండి. ఆ పసిడివాక్కులను ఆనాటి సమాజానికి, కాలపరిస్థితులకు అన్వయించుకుని, చెవులు తూట్లుపడేటట్లు రణగొణధ్వనులుచేసే ఈ నాటి రాజకీయ నాయకమ్మన్యులు, వారి వందిమాగధులు తక్కుంగల దేశసేవాపరాయణులేగాక, నిశ్శబ్దంగా నిరాడంబరంగా విద్యారంగంలో నైతేనేమి, వైజ్ఞానికరంగంలో నైతేనేమి నిరంతరకృషి చేస్తున్న మేధావులు కూడా సమాజసేవకులేనని అర్థం చెప్పుకోవడం తప్పుకాదేమో! ఆ దృష్టితో చూస్తే, మన నెల్లూరులో ఒకానొక మహామూలాల నిత్యం వైజ్ఞానికయజ్ఞం నిర్వహిస్తూ, ఎందరెందరో విద్యార్థుల లేత మెదళ్ళను పదునుపెడుతూ, వారిని శాస్త్ర ప్రయోగాలలో నిమగ్నం చేస్తూ, వారి ఆలోచనా సరళిలో తీవ్ర దృక్పథంలో మార్పులు తెస్తూ, జిజ్ఞాసులుగా రూపొందిస్తున్న 'ఎగ్రెట్' అనే సైన్స్‌క్లబ్‌ను కూడా ఒక సంఘసేవా సంస్థగా మనం పరిగణించాలి. ఆ క్లబ్ అధ్యక్షుడు, పథనిర్దేశకుడు అయిన వి. ఆర్. కాలేజి లెక్చరరు శ్రీ సి. వి. రావు సారథ్యంలో ఎందరో విద్యార్థులు చిన సైంటిస్టులుగా



మాటకచేరి ★★ గోపి

తయారవుతూ, ఉన్నత భవిష్యత్తు వైపు పురోగమిస్తున్నారు. ఇటీవల నేషనల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఇన్వెన్షన్స్ టాలెంట్ పోటీల్లో అఖిల భారత స్థాయిలో ప్రథమ బహుమతులు పొందిన నెల్లూరి అక్కచెల్లెళ్ళు కుమారి బెల్లి సుమన, కుమారి ఉషారాణి ఈ సైన్స్‌క్లబ్ ప్రయోగశాలలో ఓనమాలు దిద్దుకున్నవారే; సి. వి రావు గారి ఆచార్యత్వంలో ప్రయోగాలుచేసి ఆ పోటీల్లో పాల్గొన్నవారే.

ఇప్పుడు మరొక విదుషీమణిని వైజ్ఞానిక రంగానికి అందించింది సైన్స్‌క్లబ్బు. ఆమె—వి. ఆర్. కాలేజి లెక్చరరు శ్రీ సి. సంజీవరావు కుమార్తె కుమారి అరుణకుమారి.

అరుణకుమారి మొన్న సెప్టెంబరులో అమెరికా వెళ్ళింది; ఒహాయోస్టేట్‌లోని సిన్సినాటి యూనివర్సిటీలో బయోకెమిస్ట్రీలో పరిశోధన సాగిస్తూంది.

నేషనల్ సైన్స్‌టాలెంట్ సర్చ్ స్కాలర్‌షిప్ పొందిన తొలి నెల్లూరు విద్యార్థిని అరుణకుమారి. ఆమె 1971 లో డి. కె. డబ్ల్యు. కాలేజిలో ఇంటర్మీడియెట్ చదువుతుండగా, సైన్స్‌క్లబ్బులో సి వి రావుగారి నిర్దేశకత్వంలో ఒక పరిశోధనా ప్రణాళిక తయారుచేసి ఆ స్కాలర్‌షిప్పు పొందింది. ఇంటర్మీడియట్ ఫస్ట్‌క్లాసులో పాసయ్యి, బెంగుళూరు నేషనల్ కాలేజిలో బి. ఎస్‌సి చేరింది; అందులోనూ ప్రథమశ్రేణిలో కృతార్థురాలయ్యింది. తర్వాత మద్రాసు యూనివర్సిటీలో ఎం. ఎస్‌సి చేరింది. అందులోనూ ఫస్ట్‌క్లాస్ తెచ్చుకున్నది. తర్వాత పిహెచ్. డి కి అమెరికా వెళ్ళింది.

1971లో నెలకు రు 100లతో ప్రారంభమైన సైన్స్ టాలెంట్ స్కాలర్‌షిప్ తర్వాత రు 150 లకు పెరిగింది; ఆమె ఎం.ఎస్‌సి కి వచ్చేసరికి రు 250 లయింది. ప్రతి సారీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలవుతూ వస్తుండటంవల్ల ఆ స్కాలర్‌షిప్పు ఆమెను వదలకుండా వచ్చింది. ఎం ఎస్‌సి లోనూ ఫస్ట్‌క్లాస్ రావడంతో, పి. హెచ్ డి. కి అమెరికా వెళ్ళడానికి ఆ స్కాలర్‌షిప్పు కొంత సహకరించింది. ఆమె మూడేళ్ళు అమెరికాలో వుండి, పిహెచ్ డి. పూర్తిచేసుకునేదాకా స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది.

అసలు ఇటువంటి సైన్స్ ప్రణాళిక ఒకటివుందనికాని, అదివిద్యార్థులలో వైజ్ఞానిక స్పృహనుకల్గించి, వారి దక్షతల భవిష్యత్తుకు దోహదం చేయగలదనికాని ఎంతమంది సైన్స్‌టీచర్లకు తెలుసునో చెప్పండి? ఒకవేళ తెలిసినా వారు చేస్తున్నదేమిటో పిల్లకాయలను ప్రోత్సహిస్తున్నదేమిటో చెప్పండి? గుడ్డెద్దు చేలోపడ్డట్టు పాఠాలు చెప్పడం, అడపాదడపా మొక్కుబడిగా కొన్నట్టు ప్రయోగాలు చేయించడం చేతులు దులుపుకోవడంతప్ప, విద్యార్థుల్లో సైన్సుపట్ల అవగాహన అభిరుచి కల్గించడానికి గాని సృజనాత్మకశక్తిని తట్టిలేపడానికిగాని ప్రయత్నిస్తున్న టీచర్లెంతమంది ఉన్నారు? వైజ్ఞానిక వాతావరణాన్ని సృష్టిస్తున్న విద్యాసంస్థలెన్ని ఉన్నాయి?

'అన్నీ వేదాల్లోనే వున్నాయష' అన్నట్టు ఈలోకంలోని విజ్ఞానసంపద యావత్తూ పుస్తకాల్లో నిక్షిప్తమై భద్రంగా వుందని, విద్యార్థులు కళ్ళల్లో వత్తులువేసుకొని చదవ పాఠ్యపుస్తకాలను కంఠోపాఠంచేసేస్తే తరించిపోగలరని మనకొక గట్టినమ్మకం. అందువల్లనే విద్యార్థులు పుస్తకాల పురుగులుగా, గైడు గంగిరెద్దులుగా తయారైపోతున్నారు. కాదు; వారిని అట్లా తయారుచేస్తున్నాయి మా కాలేజీలు, హైస్కూళ్ళు!

అనుభవజ్ఞుడైన ఒక విద్యావేత్త మన చదువుసాముల తీరుతెన్నులనుగూర్చి ఏమంటున్నాడో వినండి—"Books can give them knowledge. But the love of knowledge, and the intellectual and moral metabolism that trasforms knowledge into wisdom is imparted through the charisma of the teacher.


"That these simple factors are not generally recognized is the result of our having reduced higher education into a confrontation between those who have stopped learning and those who not yet started..."

— తరువాయి 7 వ పేజీలో

'తూర్పు-పడమర'

-సమీక్షపై పాఠకులు

'గోపి'గారు రాసిన 'తూర్పు-పడమర' చిత్ర సమీక్ష (నవంబరు 5) పై కొన్ని కొంచెం అవసరం అనిపించింది. కనీసం ఊహకైనా అందని నాజూకు సమస్యలను సృష్టించటం తెలుగు సినిమాకు నరదా అని, ప్రేమ, పెళ్ళి తప్ప మరో సమస్య మన దర్శకుల దృష్టికి రాదని సమీక్షకుని



బాలచందర్ 'శృంగారలీల'లో లక్ష్మి సింగారం!

ఆరోపణ. ఈ చిత్రంలో కనిపించే సంఘటనలు జీవితంలో తప్పక జరుగుతున్నవే. ముఖ్యంగా శివరంజని, సూర్యంవంటి ప్రేమికులు కోకొల్లలు. ఈ సమీక్షకునికి యీ యితివృత్తం ఎందుకు వూహకైనా అందనిదిగా అనిపించిందో తెలియదు. ప్రేమ, పెళ్ళి వంటి సమస్యలు యీ కాలంలో నూటికి యాభైశాతం తెగనివిగా వుంటున్నాయి

ముఖ్యంగా సమీక్షకుడు యీ చిత్రంలో 'దర్శకుడు చెప్పదలచుకున్నది వావి వరుసలు లేకపోయినా పెళ్ళి చేసుకొనే అరాచక స్థితికి, ఆటవిక దశకు యీ సమాజం దిగజారాలనా?' అంటూ వ్యంగ్యాన్ని మేళవించారు. శివరంజని-సూర్యం, జగన్నాథం-కళ్యాణి జంటలు ఒకరి నొకరు వావి వరుసలు తెలుసుకొని ప్రేమించారా? శివరంజని ఎవరో జగన్నాథానికి తెలియదు, పైగా సూర్యం జగన్నాథం కొడుకని శివరంజనికి తెలియదు. సూర్యం తన తల్లిని ప్రేమిస్తున్నాడని కళ్యాణికి తెలియదు. ఇందులో ప్రేమించటం అనేది కేవలం యాదృచ్ఛికంగానే జరిగింది. అంతేకాని వావి వరుసలు తెలిసి ప్రేమించటంగాని ప్రేమించబడటంగాని కాదు. ఇది అరాచక స్థితి, ఆటవికజాతి వ్యవహారం ఎట్లా అవుతుంది? చివర్న వావి వరుసలు తెలిశాయి కనుకే దర్శకుడు పెళ్ళిళ్ళు జరపలేదు.

గోపిగారు చిత్రం ముగింపు మరుగునపర్చడం అర్థంకావటంలేదు; ఏదో సర్దుబాటుచేసి ఒక పెళ్ళయినా జరిపించి శుభం పల్కించకుండా కొత్తతరహా ముగింపునిచ్చాడు అంటూ క్షామిస్తారు. ఇవి దర్శకుని ప్రతిభగాని, మానసిక బలంగాని కానేరదు. తప్పనిసరిగా రెండు జంటలను విడదీయవలసిందే. ఆ సమీక్షకుడే దర్శకుడైతే ఏం చేసేవాడో తెలియదు! మరొకదగ్గర ప్రస్తావిస్తూ వయోభేదాలనుబట్టి రెండు జంటల ప్రేమ అసహజమైనదని, వారిది ప్రేమే అని ఎందుకనుకోవాలి, కామవాంఛ ఎందుకు కాకూడదు అంటూ రాశారు. వీరి విమర్శనా దృష్టి యింత దారుణంగా వుండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. వయోభేదం గల ప్రేమ అసహజమైన ప్రేమ అని నిర్వచనమా? ఇది కామవాంఛ అయివుంటే సూర్యం శివరంజనిని ఎప్పుడో అనుభవించేవాడే. శివరంజని సూర్యంచేతిని రాత్రిలో పట్టివెళ్తూ 'యీ తాడు తెంపుకొని వెళ్ళితేనేమునికి కవర్తైనాకాను' అంటూ హెచ్చరించి వెళ్తుంది. సహజంగా వ్యక్తిత్వంగలవాడైన సూర్యం ఏ కామవాంఛవలన కట్టుబడాల్సివుండవచ్చింది? (కేవలం యీ వుద్రేక లక్షణాలవల్లే సూర్యం తండ్రికి దూరంగా రావటం గోపిగారు గ్రహించారా?) శివరంజని సంగీత సరస్వతి. తన పనిమనిషి సంగీత అభ్యాసం చేస్తుంటే ఎంతో మెచ్చుకుంటుంది. సూర్యం యిది దృష్టిలో వుంచుకొనే మృదంగం, సంగీతం అభ్యసించి సిద్ధహస్తుడై ఆమె మన్ననకు పాత్రుడౌతాడు. ఇదికూడా కేవలం కామవాంఛేనా? ఏమిటోగాని యీ విమర్శకు కారణం అగుపించదు.

సన్నివేశం ఎవరిమీద జరుగుతుందో ఆ పాత్రను తెరమరుగుచేసి అప్రధానపాత్రల మీదకు దృష్టి మళ్ళించటం దర్శకుని ప్రతిభకు తార్కాణం కాని నరదామాత్రంకాదు. అప్రధాన పాత్రచేత ప్రధానపాత్రయొక్క భావాలను ప్రస్ఫుటింపచేయటంవల్ల ప్రధాన పాత్రపై ప్రేక్షకునికి పటిష్ఠభావం పెరుగుతుంది. విమర్శరాసేవారు ఏదో విమర్శించాలనే దృక్పథాన్ని వదలాలి. సద్విమర్శలు దర్శకుని మేధస్సును, చదువరుల దర్శక దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదమిస్తాయి.

నెల్లూరు —'పణ్యభాచారి'

★ ★ ★

"తూర్పు పడమరలు కలుసుకోవు గనుక వదరు పెళ్ళిళ్ళు జరగవు. ఇదీ మేధావులైన కథకుడు, దర్శకుడు మనకు అందించదలచిన సందేశం" అన్నారు 'గోపి'. ప్రతిచిత్రం ఏదో ఒక సందేశాన్నందించాలని ఏమైనా రూలువుందా? అది సందేశాత్మకమనుకోకండి; వినోదాత్మకమే ననుకొండి. సందేశాత్మకమైన చిత్రానికే కళాత్మక విలువలనాపాదించాలంటారా? (ఉదా: మహాత్ముడు) సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలతోనే చిత్రాలు నిర్మించాలనే దృష్టి అందరికీ ఉండకపోవచ్చు.

"ఊహకందని నాజూకు సమస్యలు, ఛిత్ర విచిత్ర ప్రణయాలు సృష్టించడం తెలుగు సినిమాకొక సరదా" అన్నారు. ప్రతివ్యక్తి ఈ విమర్శకునిపలె సగటు మనిషి సమస్యలను చూడలేకపోవచ్చు; చూదినా పట్టించుకోకపోవచ్చు. కొన్ని నాజూకు సమస్యలు తన దృష్టిలో పడివుండకపోవచ్చు. ఒక్కో దర్శకుని దృక్పథం ఒక్కోవిధంగా ఉంటుంది. ఒక్కో దర్శకుడు సృష్టించే పాత్రలు ఒక్కోరీతిలో ఉంటాయి. ఉదాహరణకు 'అంతులేనికథ'లో సరిత. సరిత అరుణ్‌ఘోష్‌ను పెళ్ళిచేసుకోడానికి అడ్డంకి ఏమిటి? ఆమె ఆత్మాభిమానం 'గోపి' గారి దృష్టిలో ఒక నాజూకుసమస్యే అవుతుంది.

అట్లాగే ఆవేశపరుడైన సత్యం వంటి యువకుడు తన తల్లివయస్సుగల స్త్రీతో ప్రణయంలో చిక్కుకోవడం నాజూకు సమస్యే కావచ్చునేమో! అట్లా అయితే బాలచందర్ సృష్టించేపాత్రలు సమస్యలు అన్నీ నాజూకు పాత్రలు కావాలి. (ఉదా: 'జీవితరంగం'లో ప్రమీల, 'బొమ్మా-బొరుసా'లో ఎస్. వరలక్ష్మి, చలం; సరిత) ఈ నాజూకు పాత్రలు సృష్టించిన నాజూకు సమస్యలనే సగటు ప్రజలు కోకొల్లలుగా చూచి బాక్సాఫీస్ హిట్స్ ఎందుకు చేస్తారో మరి? (తెలుగులో కాకపోతే తమిళంలోనైనా.)

పాత్రల స్వగతాలు అనౌచిత్యంగా ఎక్కడున్నాయి? వాటిలో అప్రయోజకత్వం ఏమి కనిపించింది? ముఖ్యంగా నాగేష్ స్వగతం ఎంతచక్కగా ఉండి, అతని పాత్రను ఎంతబాగా తెలియజేస్తుందో చూడండి!

'ప్రధాన పాత్రలను కనుమరుగుచేసి అప్రధాన పాత్రలమీదికి కెమరా మళ్ళించడం ఆయన (దాసరి) కొక నరదా' అన్నారు. ప్రధాన పాత్రలమధ్య సన్నివేశాన్ని ప్రత్యక్షంగా తెరపై చూపించడం కంటే చూపకపోవడమే ఒక్కోసన్నివేశానికి ఇంకా బలాన్ని, బిగిని యిస్తుంది. ఉదా: పాటకచేరీనుండి తిరిగివచ్చిన శివరంజని, కాదునమనరించి సూర్యంవున్న గదిలోకి పోయినప్పుడు వారిద్దర్నీ చూపకుండా వారిమాటలనే వినిపించడం; మిద్దె దిగి వస్తున్న వాటి తెగిన కాడును చూపడం అసన్నివేశానికి మరింత అందాన్నివ్వలేదా?

తెనాలి —వాణి



కె. రామప్రసాదరెడ్డి ఎం. బి., బి. ఎస్.– ప్రవీణ; బల్లా జగన్మోహనరెడ్డి ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్) –వసుధ. వీరి వివాహాలు 3 తేదీ నెల్లూరులో జరిగాయి.

రైతు రాజులకు జేజేలు!

ఆహార ధాన్యాలను ఎక్కువగా పండించే ఆంధ్రప్రదేశ్ దక్షిణాది ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందింది. చెరుకు, పొగాకు, నూనెగింజలు, మిరప వంటి పంటల ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం. ఆహార ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశం అంతటికి అగ్రభాగాన నిలిచింది. అనేక సంవత్సరాలుగా ఆహారోత్పత్తిని అధికతరం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా కృషి జరుగుతున్నది. 20 సూత్రాల కార్యక్రమంలో 50 లక్షల హెక్టారుల అదనపుసాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికి మన వంతు చేయడానికి అవిరళంగా కృషి జరుగుతున్నది.

1965 లో అధిక దిగుబడినిచ్చే వరివంగడాలను చేపట్టడంద్వారా దేశం అంతటికి మన రాష్ట్రం మార్గదర్శకమయింది. మేలురకం విత్తనాలను వినియోగించేటట్లు చూడడానికి నిరంతర నిర్విరామకృషి జరిగింది. 'జయ', 'సోనా', 'రత్న', 'జగన్నాథ్', 'ఆర్. పి. 193' వంటి వరిరకాల పేర్లు ఇటీవలికాలంలో ఇంటింటా బహుళప్రచారంలోకి వచ్చాయి.

1950-51 లో 40.30 లక్షల టన్నులు వున్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1964-65 నాటికి 77.04 లక్షల టన్నులకు; 74-75 సంవత్సరంలో 90.86 లక్షలకు చేరుకుంది. 1976-77 లో కోటి టన్నులవరకు వుంటుందని అంచనా. అదేవిధంగా సేద్యపుభూమి విస్తీర్ణం 1951 నుంచి 1974-75 వరకు రమారమి 12.4 శాతం పెరిగింది.

కార్యదీక్షతో కర్తవ్యపరాయణతతో ఆహార రంగంలో దిగుబడులను ద్విగుణీకృతం, త్రిగుణీకృతం చేస్తున్న రైతురాజులకు జేజేలు! భారతజాతి వీరికి ఎంతో ఋణపడివుంది.

Matter No: 21

డైరెక్టరు-
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

శ్రీ లక్ష్మణాశ్రమం

చిల్లకూరు,

గూడూరు తాలూకా – నెల్లూరు జిల్లా

ప్రకటన

మూలం వెంకట్రామయ్య అనునతను 1975 వరకు గవర్నమెంటు సర్వీసులో వుంటూ ఆదేసమయంలో శ్రీ లక్ష్మణాశ్రమం మేనేజరుగా అక్రమాధికార హోదాను కల్పించుకొని ఆశ్రమ ఆస్తిని దుర్వినియోగపరచడమేగాక, ఆశ్రమగేటు నద్ద కాపురముంటూ యోగీశ్వర శ్రీ లక్ష్మణ స్వామివారిమీదికి అవ్యాకవ్యాకు తగవులు పెస్తూ, అనరానిదుర్భాషలాడుతూ ఆశ్రమ నిర్వహణకు ప్రత్యక్షవిరోధియై, తిరుగు బాటుదారుగా ప్రవర్తించుచున్నాడు. కాన అతనిని ఆశ్రమమునుండి బహిష్కరించట మైనది. అతనికి ఆశ్రమానికి ఎప్పటికి ఏలాంటి సంబంధములేదు. ఏదైన తనకై తాను కలగజేసుకొని ఏలాంటి పోకిరి తనము చేసినయెడల చర్యతీసుకోబడును. మరియు ఇదిమొదలు ఆశ్రమ విషయంలో ఏలాంటి దుశ్చర్యలకుదిగి దుర్మార్గముగా వర్తించినయెడల శిక్షార్హుడు కాగలడని ప్రకటించుచున్నాము

ఇట్లు,

శ్రీ లక్ష్మణాశ్రమాధిపతులు,

యోగీశ్వర శ్రీ లక్ష్మణులు

నెల్లూరు సబ్ కోర్టులో

ఓ. ఎస్. నెం 66/1976

1) కాలంశెట్టి నాగేంద్రరావు వగైరా–వాద్లు

1) కాలంశెట్టి శ్యామలమ్మ వగైరా –ప్రతివాదులు

9) కాలంశెట్టి మోహనరావు, 10) కాలంశెట్టి రమణరావు–ప్రతివాదులు అనువార్లకు

యీ నెంబరు వాదులు పార్టిషను వగైరా పరిహారముల గోరి దావావేసియున్నందున మీకు దావానోటీసుజారిచేస్తూ (యస్. యస్ ద్వారా) 1-12-76 తేదికి వాయిదా వేసియున్నారు గాన మీకు ఏమైనా అభ్యంతరణ వున్నయెడల సదరుతేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారియొక్క హాజరయి తెల్పుకోవలసినది: లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెల్పుకొనేది,

—టి వి సుబ్రహ్మణ్యం, వాదిఅడ్వకేటు

నెల్లూరు ప్రి. డి. ము కోర్టులో

ఇ. పి నెం 371/74 ఓ. ఎస్ 395/72

తిక్కవరపు క్రిష్టమ్మ –డి హో(2వ వాది)

Vs

షేకు కాశేషాసాహెబు – 3 డి ప్రతివాది

ఈ నెంబరు డిక్రీదారీకిగాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారివలన 6–12–76 తేదిన బహిరంగముగా వేలం వేయబడును.

—షెడ్యూలు—

నెల్లూరు డి. రి. యిలాకా, ముత్తుకూరు స. రి లో చేరిన నెల్లూరుతాలూకా పిడతాపోలూరు మజరా, బంగారుదొర్వు అంగడిగ్రామంలో ప్రతివాది తాలూకు మెట్ట భూమి వివరం:– నెం 211 పట్టా సర్వే నెం 321 యం 8–40 టిలో యం 0-90 ట్లకు హద్దులు– [తూ] షేకు బందు సాహెబ్ తోట [ద] షేకు దాన్‌బాషా, వాకాటి పిచ్చిరెడ్డివద్ద కొనుగోలు చేసుకున్న తోట, [ప] కరేటి రోశయ్య తోట [ఉ] వాకాటి పిచ్చిరెడ్డి వగైరాల తోట. యీ హద్దులగోని యం 0–90 సెంట్లు మెట్టభూమి.

డి. హో. వ్యాల్యు : రూ 2000-00

అమీనా వ్యాల్యు : రూ 150_000

—టి. వి. సుబ్రహ్మణ్యంగారు, డి. హో. అడ్వకేటు.

బాలాజీనగర్

(3వ పేజికొరవ)

మరొకటుంటుందా అన్నారు? అంతెందుకండీ? మన చిన్నబజారు ఏమంత చిన్నది గనుక? పెద్దబజారు ఏమంత పెద్దది గనుక? మన ట్రంకురోడ్డు అసలు ట్రంకు రోడ్డు కాదుగదా?

అట్లా వర్ణించుకుంటూ పోగ పోగా, కట్టకడపటి నెల్లూరు టిట్ టాలో 'బాలాజీనగర్' అనే కలియుగారాధ్యదైవ నామాంకితమైన ఒకానొక నగరంవస్తుంది. పాపం– ఈ పేరు పెట్టినవారెవరో, ఆపేరు పెట్టినవారెవరోకాని, సాక్షాత్తూ ఏడు కొండలవాడిపేరు పెట్టే ఆయన మాదిర్నే పవిత్రంగా, ప్రశాంతంగా, ప్రసన్నంగా, ఉదాత్తంగా, ఉన్నతంగా వగైరా వగైరాలుగా వుండగలదని పొరబడ్డారనిపిస్తుంది. వచ్చు

అది దురాశేమీకాదు. కొత్తప్రాంతం; కొంగ్రొత్త కట్టడాలు; సర్వకొత్తవీధులు, అన్నీ తీర్చిదిద్దినట్టు. ఏ చండీఘర్ మాదిర్నో తయారుకావాలను కోవడంలో తప్పేముంది?

ఏటొచ్చీ కాల్రకమేపీ సదరు బాలాజీ నగర్ 'బజీద్‌నగర్'గా పిరాయింపై పోయింది. ఈ మాట కొంచెం ఘాటుగానే వుంది; అసహ్యంగా నూవుంది. కానీ ఒక్కసారి ఆ నగరశోభను తిలకిస్తే, దానికంటే ఈ మాట ఎక్కువేమీకాదని; అది విరతిమ్మే వాసనలకంటే ఈ మాట ఘాటుగా ఏమీలేదని అనిపించక తప్పదు (బజీత్ అంటే బ్రౌణ్యం ఇచ్చిన అర్థం Disgrace, Ignominy....)

ఇటీవలొకసారి ఈ విలేఖరి–ఖర్మగాలి– బాలాజీనగర్‌కు వెళ్ళవలసి వచ్చింది. పిలిచీ పిలవకముందే రిక్షావచ్చింది బాలాజీ నగర్... అని అనకముందే అడ్రసు చెప్పకుండా వెళ్ళిపోయింది. తర్వాత ఇంకో రిక్షా రెట్టింపు బాడుగయిచ్చి, బతిమలాడందే రానిదంటే నమ్మండిసార్!

అప్పుడెప్పుడో అభిమన్యుడు పద్మవ్యూహాన్ని ఛేదించాడని మహాభారతం గొప్పలు చెప్తుంది. అదే నిజమైతే అయన్నిప్పుడొచ్చి మనబాలాజీనగర్లో కండెలుసుకొని బయటపడమనండి చూద్దాం! ఈ విలేఖరి వెళ్ళాల్సిన ఇంటికోసం ఆ దిక్కిరి బిక్కిరి వీధుల్లో ముక్కాలుగంటసేపు కాలు గాలిన పిల్లిమాదిరి తిరిగేసరికి రిక్షాతను 'ఈ తిరుగుడుకి మీ బాడుగకి సరి, ఇక దిగండి' అని హుకుం జారీచేశాడు.

తర్వాత ఇల్లు 'కనిపెట్టడా'నికి విలేఖరి పడిన తిప్పలు చెప్పనక్కరలేదు. ఐనా అదంతా వేరేకథనుకోండి. కొత్తవాళ్ళకు తమనగరం అంతుబట్టదనేది బాలాజీనగర వాసులకొక గర్వకారణం! 'కొత్తగా యిక్కడ బాడుగకు చేరేవారు అర్నెల్ల దాకా రోజూ దారితప్పి, నానాతిప్పలుపడాల్సిందే'–అని ఒక 'బాలాజీ' ఈవిలేఖరితో అన్నాడు. అట్లా వెతుకలాడ్తుండేవారిని చూచి 'దాంచూడూ, తెన్నుచూడూ' అని తాను ఎగతాళి చేస్తుంటానని చెప్పాడు.

పరే–టౌన్‌ప్లానింగు సంగతి అట్టుం చండి; అది గతజలసేతుబంధనం. బాలాజీనగర్‌లో రోడ్లనబడే డొంకలు వాగులావున్నాయి. ఏలూరు రోడ్లను చూచారా ఎప్పుడైనా? ఈ రాష్ట్రంమొత్తమ్మీద వాటిని మించిన మురదష్టపురోడ్లు లేవని ప్రతీతి. కానీ అట్లా అనుకోవడం కేవలం అజ్ఞానం. మనబాలాజీనగర్ రోడ్ల ముందు ఏలూరు రోడ్లేకాదు; ఏవైనా బలాదూరే! ఆ రోడ్లను బాలాజీనగరవాసులు ముచ్చటగా ముద్దుగా 'ప్రసూతికేంద్రా' లనిపిల్చుకొంటుంటారట అంటే ఏమిటో టీకాటిప్పణి అక్కరలేదుకదా? 'అధునాతన యువతి శరీరంమీది అమ్మోరుమచ్చల మాదిరివున్నాయి మారోడ్లమీద గతుకులు'

–అని పిల్లకవి పొయిటిగ్గా వర్ణించాడు.

వాసదేవుడు కాస్త కరుణిస్తేదాలం, ఇక పిల్లకాయలకు ఆటస్థలాలు టూ వేరే అవసరంలేదు. చక్కగా కాగితపుపడవలు తయారుచేసుకొని, ఆవీధుల్లో నడిచే కాల్వల్లో, రోడ్లనబడే గుంటల్లో హాయిగా ఆడుకోవచ్చు

వీధులు దుర్గంధభూయిష్టంగా వున్నాయంటే, అది వీధుల తప్పుకాదని; అసలు సీక్ సెన్స్ మరీ సల్లసూరైపోయిందని; ప్రతి ఇల్లాలూ తనయింటి చెత్తాచెదారాన్ని పొరుగింటివారిలి చేర్చడం, రోడ్లమీద సెప్టిక్ సిలిండర్లు పెట్టి, గిర్పు ధారా ప్రవాహంగా పారి పడం కారణాలని పాలకుల దృఢాభిప్రాయమట. అందులో కొంతైనా వాస్తవం లేకపోలేదు. మనయింటి బజారే పొరుగింటిముందు పేకవేస్తే, మన యింటిబిడ్డ పొరుగింటి గోడక్రింద మలవిసర్జనచేస్తే మన ఇళ్ళు పరిశుభ్రంగా వుండగలవన్న వుద్దేశం, అన్నిటికంటే యిక్కడ ఎక్కువగానున్నట్లుంది. ఇంకొంత స్థలం రూ. 50 లనుండి వందకు పెరిగితే, రూ. 200 లు కాకపోతుందా; రెండు మూడు కాకపోతుందా, మూడు నాలుగ్గా మారకపోతుందా అనే ఆశాసోపానాలనెక్కుతూ, ఖాళీస్థలాలను స్థలాలుగానేవుంచు కొన్న ఆసాములను అవి సామూహిక మలమూత్ర విసర్జనాకేంద్రాలుగా తయారైనా పట్టింపులేదు. ఎంత ఎదురుపడితే అంతబలంఅని వారి భావమేమో! ఫలితం ఏమిటయ్యా అంటే–ముక్కు, కళ్ళుమూసుకొందే వీధిలో అడుగుపెట్టలేం. ముక్కు సరే, కళ్ళుమూసుకుంటే ఇబ్బందికదా?– అంటారా; ఏంఫర్వాలేదు. కళ్ళుతెరచుకున్నా ఆ మయసభలో నడవడం మానవమాత్రులకు అలివియయ్యేపనికాదు!

సరే, ఇక వీధిదీపాలున్నాయి. అవి 'విధిదీపాలు'. అవి వెలగడం, వెలక్క పోవడం మనచేతిలో పనికాదు. చూచి చూచి ముఖ్యమైన కేంద్రాల్లో, కూడళ్ళలోనే దీపాలు హమేషానమ్మచేస్తుంటాయి. ఎవ్వడుగాలి? ఇదిగి లాభమేమిటి? కాబట్టి వీధిదీపాలున్నాయనుకోవడం, అవి వెలగడంలేదని వాపోవడం కూడదని; అసలవి లేనేలేవనుకోవడం ఉత్తమమని; తప్పినారి ఎక్కడైనా ఒకటిరెండు వెలిగితే అది పొరబాటు అని సరిపెట్టుకొనిపోతుండాలని బాలాజీనగరవాసుల స్థిరాభిప్రాయం!

ఏమి వున్నా ఏమిలేకున్నా, బాలాజీ నగర్‌లో టీబంకులు గింకులు మాత్రం పుట్టగొడుగులమాదిరి పుట్టుకొచ్చాయి. వాటికి లైసెన్సు వున్నా లేకున్నా అడిగేనాథుండడు. ఒకవేళ పంచాయితీవారు లైసెన్సు రద్దుచేసినా వాటికొచ్చే ఇబ్బందియేమీవుండదు; అవి నిరాఘాటంగానే సాగిపోతుంటాయి. సదరు బంకులు, హోటళ్ళు కాల్చిన పొట్టు గిట్టు, సెప్టిక్ ట్యాంకుల బురదగిరద, పుల్లాకులు గిల్లాకులు, ఇంకా మట్టీ మశానం సమస్తం రోడ్డుమీదికి చేరాల్సిందే!

మరచాము–ఈ పంచాయితీవారు ఒకటి రెండు రోడ్లకు కాల్వలు కట్టింది. మురికినీటికి మోక్షం కల్పించాలని ఒక సుముహూర్తాన ఏకగ్రీవంగా తీర్మానం వ్రాసిపెట్టుకున్నారట. అదెప్పుడో తెలుసా? 1975 అక్టోబరు 25 తేదీన. సంవత్సరంమీద మరొక నెల పైబడ్డా ఆ కాగితానికి ప్రాణంరాలేదు; ఆ తీర్మానానికి ఊపిరి రాలేదు!

సాధారణంగా పంచాయితీ రాజ్యంలో ఏకోరిక కోరినా రెడీమేడ్ గావచ్చే జవాబు 'నిధులు లేవు' అని బాలాజీనగర్‌కు అంతటి దరిద్రం లేదనే అనుకొంటాము డబ్బు దస్కం దండిగానే వుందని తెలుస్తూది. ఐనా అంగట్లో అన్నీ వున్నా, అల్లునినోట్లో శని వున్నట్టుంది బాలాజీ నగర పరిస్థితి. పోనీ, దాలినంత డబ్బు లేదనే అనుకొందాము, కనీసం రోడ్లను బాగుపరచే దిక్కు అయినా లేకుంటే ఎట్లాగండీ? అందుక్కూడా డబ్బులేకపోతే, అది పంచాయితీయా పాడుపీనా?

పంచాయితీ మరీ అంత దివాలాతీసి వుంటే కొంచెం పన్నులు ఎక్కువచేయవచ్చుకదా? మురికికూపాలో, బహిరంగ పాయిఖానాలతో, గతుకుల రోడ్లతో, దుర్గంధ సాగరాలతో, దోమలదాడులతో, ఈగలదండుతో ఉక్కిరిబిక్కిరయ్యేకంటే ప్రభుత్వానికి యింకాస్త ఎక్కువ ముదుపు చెల్లించుకోవడం బాధాకరం కాదని బాలాజీనగరవాసులు భావించరంటారా?

పోనిండి; నెల్లూరు మునిసిపాలిటీ దళంపై వేస్తేపోదా? స్వర్గవాసియైన శ్రీ నాగేశ్వరరావు హయాంలో నెల్లూరు యిప్పటిప్పుడే కళకళలాడ్తూందికదా? ఆ యోగం బాలాజీనగర్ కూ పట్టేట్లు చేయొచ్చునే? అసలు బాలాజీనగర్ నెవరైనా ఈ పనికాద; నెల్లూరులో భాగమేకదా?

—ఇదండీ నవ బాలాజీనగర్ కథ కమామీషు. ఇప్పుడు చెప్పండి–దీని బాలాజీనగరవాల్నా, దగుల్బాజీనగరవాల్నా, బజీదునగరవాల్నా?

ఉన్నమాట

(3వ పేజీ కొరవ)

గంటకొకసారి గతిలేని దయనీయ పరిస్థితి అయ్యోపాపమని ప్రభుత్వం వంద బదులు రూ 150 లుగా సహాయందిస్తే, ఆ డబ్బు కల్లుసారాయి అంగళ్ళకు చేరుతున్నదంటే ఏమనుకోవాలి? అలాగా వుద్దేదనంతో దేశం గుల్లకాకుండటానికి ప్రభుత్వం కుటుంబనియంత్రణను మహోద్యమంగా ప్రారంభించింది; మహోద్యమంగా నిర్వహిస్తున్నది. పేదసాదను, అజ్ఞానులు విద్యావంతులను ఆకర్షించడానికి అవరేషను వంకరూపాయలు రొక్కబహుమతిని దీరలు దోసిటతు తగిరతర ఎరవేస్తున్నదీని స్వయోగిస్తున్నది. ప్రభుత్వం యిస్తున్నది పాపపు సొమ్మేమీకాదు; ప్రజల కష్టార్జితమే. అటువంటి డబ్బుహుశా కల్లుసారాయి అంగళ్ళ పాలవుతున్నదంటే ఏమనుకోవాలి? మొన్న పాకవుళ్ళో పొకడు 'వాసెక్టమి' ఆపరేషను చేయించుకున్నాడట; చేయించుకున్న అరగంటలోపల ఆనందంతో వాళ్ళపురంబదీ బీసిలో పొర్లాడుతున్నాడట. జేబులోని కుటుంబనియంత్రణ డబ్బు ఖర్చుగవుతున్నా తెలియని స్థితిలో అతడుండినాడట. వరదప్రాంతాల్లో, కుటుంబనియంత్రణ కేంద్ర ప్రాంతాల్లో యిటువంటి దృశ్యాలు సర్వసాధారణమై పోయాయని అందరూ చెప్పున్నారు.

కల్లుసారాయి దుష్ప్రభావం, మద్యపానం సాధ్యమైకోద్దరణ పథకాలమీద, జాతీయ కార్యక్రమాలమీద ఎంతగానో పడుతున్నాయో గుర్తించడానికి పై సాక్ష్యాలను వుల్లేఖించవలసివచ్చింది. త్రాగుడు వాళినంతా నిర్మూలం, నిరుపయోగం చేయకముందే మేలుకోవడం మంచిది.

కుటుంబనియంత్రణోద్యమం అవసరమైంది, అభినందనీయమైంది. జనాభాను పరిమితపరచుకోకుంటే, భవిష్యత్తులో మన బ్రతుకులు దుర్భరంకావడమేకాక, బిడ్డగన్న సొమ్ము యిచ్చే విధేమేమీకూడా వుండదు. అందువల్ల మనకార్యక్రమాలన్నిటిలో దీనికి ప్రాధాన్యమివ్వడం, ప్రథమస్థానమివ్వడం సముచితంగా వుంది. ఉజ్జ్వలను నిర్ణయించుకొని వొక మహాయజ్ఞంగా దీనిని అమలుజరపడం అభినందనీయంగా వుంది.

దాని అతిశౌండర, అత్యాశపల్లలేస్తున్న వరిదండనగయ్యే సమాయంకూడా పడదుండాలోను బజ్జు అగకుపుట్టుపిరద్దుంది అధికార్లను పరుగులెత్తిస్తున్నందువల్ల, వొక్కసారి పుపిరితిరగకుండా పూడటే వస్తేసున్నందువల్ల ప్రజల్లో విసుగు వ్యతిరేకాభిప్రాయాన్ని అప్పారపుస్తున్నది. ఇంతవరకు ఏ అధికారివద్దకు వీసకిపోయినా లోకాయుక్తి పరిచేసేయాల పనులుపెట్టేవారు రెండుఅజ్ఞాలు నిమిటు వచ్చిన పోయినా, 'లోకా' గాలం వేసినవారు. అస్సరు ఏ అధికారివద్దకు ఎంత చిన్న పనిపోయినా, అయితే ఏదైనా పరిపిఠేలీ రావాని పోయినా, కుటుంబనియంత్రణ ఆపరేషను చేయించుకుంటే పని చేస్తాననుకున్నారని చెప్తుంటున్నారు. అసలుకాలంలు, అందరు వివిరద్దల అపీసు, సైన్సు అనతంపెట్టి రోడ్ల మీద పర్యాటకర్లు పెరిగా పరుగులుదీస్తున్నారు. పాపం! వాళ్ళు అన్నిదూస్తే తాలివేసింది. ఉన్నట్టుండి వొక్కసారిగా నేలాదిమంచి అపరేషనుకే నటికి అవాన్ని చేసాస్తుదం వొక సమస్య అవుతుంది. డబ్బు రక్కరితో పూగోగారిని పేర్చర్చకం యింకో సమస్య అవుతుంది. ఈ తొందరలో, ఈ హడావిడిలో, ఈ గందరగోళంలో, ఈ విరువాళ్ళగో–పెళ్ళికానివాళ్ళ, మూసరి ముసలి కూడా విరక్షణారహితంగా అపరేషను చేయిల్ ఎక్కువేసిస్తున్నదని అంటున్నారు. రెండోసారి అపరేషను సిద్ధపడేవారూ ఎక్కువవతున్నారంటున్నారు. అవరేషను తర్వాత అశ్రద్ధవల్ల ఎంతోమంది బాధపడుతున్నారంటున్నారు. దళారీ వ్యాపారం బాగాసాగుతూనే పోతున్నదంటున్నారు. ఈ విధంగా కుటుంబనియంత్రణ అపరేషన్లనుగూర్చి అనేక కథలు చెప్పుకుంటున్నారు.

ఇంతకూ ఈ 'ఉద్యమం' 'చెప్పడం' పెద్దదిగావుందేమిటంటే, అవరేషను పెద్దదికాదు– ఆ కార్యక్రమాన్ని నమ్మితిగా, నిదానంగా, క్రమబద్ధంగా, అవిచ్ఛిన్నంగా అమలు జరపమనిమాత్రమే! చేస్తున్న మంచిపనిని వింత విడ్డూరపు కథలు చెప్పుకోడానికి ఆస్కారం కల్గించకూడదని యితడి అభిప్రాయం అంతమాత్రమే!

పంచాంగం

మార్గశీర్షమాసము

నవంబరు 22 తేదిమొదలు డిసెంబరు 21 తేదివరకు మార్గశీర్షము.

కాలమానము

ఈమాసము అధిక వర్షయోగముండదు. అయితే వైశ్యకు అనుకూలవర్షం వుండును. రవి, అనూరాధనక్షత్రం సంచారమునందున కాలమానము విపత్తుస్థితిగా వుండును.

అనూరాధ కార్తె

నవంబరు 19తేది ఉదయం 7-39 గం. మొదలు డిసెంబరు 2తేది ఉదయం 7 గం. వరకు అనూరాధకార్తె యుండును–నువృష్టి.

ముహూర్తములు

నవంబరు 24, 26 తేదీలు ముహూర్త దినములు.

నవంబరుతిథులు

20 శని	చతుర్దశి	రా 11-37 గం.న.	
21 ఆది	అమావాస్య	రా 9-39	,,
22 సోమ	మార్గశిర శుద్ధపాడ్యమి	సా. 6-51	,,
23 మంగళ	విదియ	సా 4-41	,,
24 బుధ	తదియ	మ. 2-54	,,
25 గురు	చవితి	మ 1-11	,,
26 శుక్ర	పంచమి	మ. 11-59	,,

విద్వాన్ శ్రీ వెంకటేశ్వర్లు

జిల్లావార్తలు

(2 వ పేజీకొరవ)

యువతి ఆత్మహత్య

వెంకటగిరి తాలూకా పల్లెపాడు వివాహిత యువతి, వడ్డె కులస్థుడు శ్రీ గంగయ్య భార్య ఇంద్రమ్మ (16) శవం గ్రామానికి 1½ ఫర్లాంగు దూరంలో నిమ్మతోటలోని బావిలో తేలివుండగా 13 తేది కనుగొనబడింది.

ఇంద్రమ్మకు వివాహమై రెండు మాసాలైందట. అత్తపోరు పడలేక ఆత్మహత్యానికి పూనుకున్నదని అనుకుంటున్నారు. బాలాయపల్లె పోలీస్ దర్యాప్తు చేస్తున్నది.

నేరేడుకాల్వ ప్రవాహంలో దుర్మరణం

పోయినవెల 17తేది వరదల వెల్లువల్లో వెంకటగిరి తాలూకా మన్నూరువద్ద నేరేడు కాల్వ దాటుతూ బాలిశెట్టి రమణయ్య అనే బీదరైతు కొట్టుకొని పోయాడట. రమణయ్యకు భార్య, 5 మంది బిడ్డలు వున్నారని, వారు దిక్కులేనివారైనారని గూడూరు నుండి శ్రీ సి.సి. సుబ్బయ్య వ్రాస్తున్నారు.

కావలి స్వాహా

చిట్‌ఫండ్ పేరుతో దాదాపు 3 లక్షలు స్వాహాచేసి, అగపడకుండా అదృశ్యమైన దనుకున్న శ్రీమతి పొట్లూరి వెంకట సుబ్బమ్మ రెండుమూడు వారాలనుండి నిర్భయంగా కావలిలో తిరుగుతున్నదని చూచిన వారు చెప్పున్నారు. ఆమె అజ్ఞాతంగాలేదు, అండర్ గ్రౌండులోనూలేదు; సాక్షాత్తు తన స్వంతయింట్లోనే వుంటున్నా, ఎందరికో దర్శనమిస్తున్నా, పోలీస్‌వారి లెక్కలో మాత్రం ఆమె పరారిలో వున్నట్లుగానే వుంది! ఆమెను అరెస్టు చేయడంకాగా, కనీసం దర్యాప్తుకోసమైనా కస్టడీకి తీసుకోవడంకాని జరగలేదు పోలీస్‌వారి ఈ అనాసక్త వైఖరికి కారణమేమిటా అని అందరూ విస్తుపోతున్నారు. తాను మళ్ళీ చిట్‌ఫండు ప్రారంభించి, అప్పులు తీర్చుకుంటానని సదరు వెంకటసుబ్బమ్మ చెప్పుకొంటున్నదని అంటున్నారు. మన వెర్రిజనం సంగతి అటువంటివాళ్ళకు బాగా తెలుసు; అయ్యో పాపం దెబ్బతిన్నది, సహాయపడదాం అని చీటీలు కట్టడానికి ముందుకొచ్చేజనం వుండరని ఎట్లా అనుకోగలం?

చిట్‌ఫండ్ వ్యాపారంలో వెంకటసుబ్బమ్మకు అండదండలుగావుండి, స్వాహా బయటపడేదాకా ఆమెను విడవకుండావుండి హైదరాబాదుకు పరారైనాడనుకున్న మానికల వెంకయ్య అలూరు ప్రాంతంలో కాలక్షేపం వేస్తున్నాడని చెప్పుకుంటున్నారు. వెంకటసుబ్బమ్మ భర్త, వి.వి.పి. అనాను సుబ్రామయ్యమాత్రం కావలి వదలిపెట్టలేదు; అయితే సెలవులో వున్నాడట

మొన్న 8 తేది ఎస్.పి. శ్రీ ద్వివేదిని చిట్‌ఫండ్ బాధితులు కొందరు కలుసుకొని ఈ వ్యవహారాన్ని ఆయనదృష్టికి తెచ్చారట, సదరు వెంకటసుబ్బమ్మను అరెస్టు చెయ్యవలసిందిగా ఆయన కావలిపోలిస్‌ను ఆదేశించారని తెలుస్తున్నది.

కోట పడవ మునక - లెక్చరర్ సాహసం

విత్రమైన సంఘటన. కోటవద్ద ఏరు 11 తేది ఉదయం ఉధృతంగా పొంగి పొర్లింది. వంతెనమీద మోకాళ్ళ నాలుగడుగులదాకా నీరు ప్రవహించింది. అంతకు మునుపే కోట, వాకాడు వగైరా ప్రాంతాల నుండి కాలేజి విద్యార్థులు బస్సుల్లో యథాప్రకారం విద్యానగర్ చేరుకున్నారు. వాళ్ళట్లా దాటుతూనే ఏరుపొంగి, రాకపోకలు బందైపోయాయి.

సాయంత్రం కాలేజి వదిలిపెట్టినతర్వాత 4 గంటలప్పుడు, నలుగురు విద్యార్థినులు, పెద్దతక్కువ 20 మంది విద్యార్థులు, మగ్గురు లెక్చరర్లు ఏరుదాటాల్సి వచ్చింది. అక్కడి బెస్తవాళ్ళు ఒక చిటిపడవలో అందర్నీ దాటిస్తుండినారు. కాలేజి బృందం ఆపడవలో ఎక్కింది.

ప్రయాణం క్షేమంగానే సాగింది. కాని ఒడ్డు యింకా మూడుగజాల్లో వుందనగా పడవలోకి నీళ్ళు రావడం మొదలైంది క్షణాల్లో పడవ మునిగిపోతున్నది. నీళ్ళు రావడం పడవలోపంవల్ల కాదట; ఒడ్డుకు చేరిపోయామనుకొని అందరూ ఒకపక్కకు పడవనుండి దిగడంవల్ల మునిగిందని అంటారు. ఎట్లాయితేనేం, పడవ మునిగింది; పడవలో మిగిలివుండిన నలుగురమ్మాయిలు ప్రమాదానికి గురియయ్యారు.

పెద్ద ప్రమాదమే జరగాల్సింది, కాని లెక్చరర్లు శ్రీ దస్తగిరిరెడ్డి, శ్రీ మధుసూదనరెడ్డి ధైర్యసాహసాల్తో అమ్మాయిలను రక్షించారు

అందరూ సురక్షితంగా ఒడ్డుకు చేరారు కదా- అనుకున్నారు కాని, చూసుకుంటే ఉష అనే అమ్మాయి కనబడలేదు. ఏటి వైపు చూసేసరికి దాదాపు ఫర్లాంగు దూరంలో ఆ అమ్మాయి గడ్డిపోచవలె కొట్టుకపోతూంది. తక్షణం దస్తగిరిరెడ్డి ప్రవాహంలోదూకి, ఆమెను ఒడిసిపట్టుకొని, అతికష్టం మీద ఈదుకొంటూ ఒడ్డుకు చేరాడు అంకోగణంలో ఒడ్డు చేర్తామనగా ఒక కర్రతుమ్మచెట్టును పట్టుకొన్నాడట అది బాగా నానిపోయిందేమో, వేళ్ళతో సహా ఊడిపోయిందట. మళ్ళీ ప్రవాహంలో చిక్కుకున్నారిద్దరూ. అయినా దస్తగిరిరెడ్డి సత్తువంతా కూడదీసి పోరాడి గట్టుకు చేరాడు; ఆ విద్యార్థినిని సురక్షితంగా చేర్చాడు. ఆ అమ్మాయి కరగొండ ఉపాధ్యాయుడు శ్రీ పాకాల వెంకటస్వామి కుమార్తె

సాధారణంగా ఈతగాళ్ళు ఎంతటి ప్రవాహాన్నయినా అవలీలగా ఈది ఒడ్డుకు చేరుకుంటారు; కాని ఒక ప్రాణి వెల్లువలో కొట్టుకపోవడం తెలిసినప్పుడు ఆ ఘోరదృశ్యం కళ్ళారా చూచినప్పుడు ఎంతటి గజఈతగాడైనా జంకుతాడు. ఇది ఈతగాళ్ళు స్వానుభవంతో చెప్పేమాట దస్తగిరిరెడ్డి గజఈతగాడు కాకపోయినా, తనప్రాణాలనుకూడాలక్ష్యపెట్టక, అత్యంత ప్రమాదకర పరిస్థితులలో ప్రవాహానికి ఎదురీది ఒకప్రాణిని రక్షించాడు. అది రక్షించడంకాదు, ప్రాణదానంచేయడమే!

దస్తగిరిరెడ్డి అభినందనీయుడు.

, , ,

ఆ ఏటివెల్లువలోనే, అప్పుడే ఒక మూడునెలల పసిగుడ్డు ప్రవాహంలోదిక్కున్నదట. ఆ బిడ్డ తల్లి బెస్తకులస్థురాలు. అందువల్ల నేర్పుగా బిడ్డను రక్షించుకొన్నదట.

వాకాడునుండి రెండు కొత్తరోడ్లకు విజ్ఞప్తి

2 తేది ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సూళ్ళూరుపేట వరదప్రాంతాలను సందర్శించిన సందర్భంలో ఎం.పి. శ్రీ జనార్దనరెడ్డి వాకాడునుండి రెండు కొత్తరోడ్ల నిర్మాణానికి విజ్ఞప్తిచేస్తూ ఒక నివేదిక సమర్పించాడు. వాకాడు- చిట్టమూరు, వాకాడు- మెట్టు- ఇవీ జనార్దనరెడ్డి కోరిన రోడ్లు మొదటిదానివల్ల కోట వాకాడు ప్రాంతానికి మద్రాసుకు దగ్గర మార్గమేర్పడుతుందని; రెండవదానివల్ల స్వర్ణముఖి కట్టకట్టబడి దృఢమవుతుందని, మెట్టు, గునుపాడు, కాశీపురం, బాలకపేట వగైరా గ్రామాలకు వరద తాకిడినుండి రక్షణకల్గుతుందని, వర్షాకాలంలోకూడా పై గ్రామాల మధ్య రాకపోకల సౌకర్యానికి అంతరాయం లేకుండా వుంటుందని జనార్దనరెడ్డి సూచించాడు

ముఖ్యమంత్రి ప్రక్కనే రోడ్ల ఛీఫ్ ఇంజనీరు కూడా వుండినారు; ఇన్వెస్టిగేషన్, ఎస్టిమేట్లకు అప్పుడే వుత్తరువు చేశారు.

పిగిలాం పాఠశాల

హరిజనవాడలో నెలకొల్పబడిన ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ శ్రీ ఆర్. కృష్ణంరాజు 13 తేది ప్రారంభోత్సవం చేశారు. విద్యా విస్తరణాధికారి శ్రీ సి. శేషయ్య, పంచాయితీ హరిజన సభ్యుడు శ్రీ పి. వెంకటయ్య, సుందరరావు, ఎస్. యానాదిరాజు ప్రభృతులు వుపన్యసించారు.

— —

చీడల నిరోధకం

(4వ పేజీకొరవ)

శక్తివంతమైన క్రిమినాశక ఔషధాన్ని ఉపయోగించుట, నర్సరీమళ్ళలోనే మొక్కలపై బాషధాలన్ని చల్లడం.

ఇవికాక యంత్ర సహాయంతోను, చీడల సహజ శత్రువుల సహాయంతోను చీడలను అరికట్టే పద్ధతిని అవలంబించుట వలన మొత్తం ఖర్చులు తగ్గడమేకాక, క్రిమినాశక ఔషధాలను ఇష్టంవచ్చినట్లు ఉపయోగించుటవలన పంటకు కలిగే నష్టంకూడా చాలాభాగం తగ్గించబడింది

ఈ పథకపు ఫలితాలను పరిశీలించుటకై భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కొక్క ప్రాంతంలో రెండేసి గ్రామాలను ఎన్నుకొని, చీడల బాధ ఎక్కువగాలోనయ్యే వరిరకాలపై పరిశోధనలను కొనసాగిస్తూంది. పైన పేర్కొన్న ప్రతి రెండు గ్రామాలలోను ఒక గ్రామంలో చీడలను అరికట్టుటకు కొత్త సమన్వయాత్మక పద్ధతిని, రెండవ గ్రామంలో పాతకపద్ధతిని అవలంబించడం జరుగుతుంది. మూడు సంవత్సరాలపాటు జరిపే ఈ పరిశోధనల ఫలితాలను గమనించి, రైతులకు లాభదాయకమైన పద్ధతిని సూచించడం జరుగుతుంది. ఈ పరిశోధనలు విజయవంతమైనట్లయితే మనదేశంలో వరిఉత్పత్తి రంగంలో ఒక విప్లవం ప్రారంభమౌతుందని చెప్పవచ్చు. [ఐ సి ఎ ఆర్]

— —

రైతులోకం

(4వ పేజీ కొరవ)

లభించుతుంది. మిగిలిన ఎరువులో ఒక్క 10 శాతము ఎరువుమాత్రమే తరువాతి పంటకు లభించుతుంది. తక్కిన ఎరువంతా వృధాయేనన్నమాట.

ఇక నీటిముంపునకు గురియయ్యే నేలలలో వరిపంటకు వేసిన నత్రజని ఎరువులో 30 నుండి 35 శాతము ఎరువును మాత్రమే వరిమొక్కలు గ్రహించుతాయి. తక్కినది వేరువేరు విధములుగా నష్టమైపోతుంది.

భాస్వరపు ఎరువు

పంటకువేసిన భాస్వరపు ఎరువులో 20 నుండి 25 శాతము ఎరువుమాత్రమే మొదటి పంటకు లభించుతుంది. తక్కిన ఎరువు నత్రజని ఎరువువలె వృధాకాక, తరువాతి పంటలకు వరుసగా లభించుతూనేవుంటుంది

ఆమ్లగుణముకలిగిన నేలలలో తక్కువ శాతము భాస్వరముకలిగి, భాస్వరపు ఎరువుల తయారీకి పనికిరాని స్థానికముగా లభించే రాక్‌ఫాస్ఫేటును నేరుగా, లాభదాయకముగా ఉపయోగించవచ్చును.

[ఐ. సి. ఎ. ఆర్]

— —

మాటకచేరి

(4 వ పేజీ కొరవ)

సైన్సుకు సంబంధించి మరో అపోహ వుంది. ఇంగ్లీషుమీడియంలో చదివితేనే సైన్సు విద్యార్థులు రాణిస్తారని, తెలుగు మీడియం విద్యార్థులెందుకూ పనికిరారని తల్లిదండ్రులనుకోవడం పరిపాటి. బిడ్డ సంటూ ఉండాల్నేకాని ఏ మీడియమైనా ఒకటే. అందుకు తార్కాణం అరుణకుమారి. ఆమె ఇంటర్, బి యస్‌సి. తెలుగుమీడియంలోనే చదివి పట్టాలను సాధించుకొన్నది.

ప్రతి కాలేజీ! ఒక సి వి రామన్, ప్రతి హైస్కూలుకూ ఒక సైన్సు క్లబ్బూ వుంటే, అరుణకుమారి వంటి యువసైంటిస్టులు ఇంకెంతమంది దేశానికి లభ్యమవుతారో కదా!

— —

ప్రకటన

మా తమ్ముడు నాశం పెంచలయ్య 31-8-76 తేదిన చనిపోయినాడు. అయనకు వచ్చు భాగపు ఆస్తిని మాకుమారుడు హజరత్తయ్య పేర వీలునామా వ్రాసియిచ్చివున్నాడు. సదరు పెంచలయ్యగారి భార్య చిన్నచెరుకూరు, పెద్దచెరుకూరులలోని మా కుటుంబపు సమష్టి ఆస్తిలోని కొంత భాగమును అమ్మజూపినట్లు తెలియుచున్నది. ఈ ఆస్తిని ఆమెచే విక్రయముగాని, అదుమానములుగాని లేక ఏ విధమైన పరాధీనములుగాని చేయించుకొన్న చెల్లనేరవని తెలియచేయడమైనది. ఇట్లు,

నాశం పోలయ్య

పెద్దచెరుకూరు

రాయవరపు శంకరయ్య అండ్ సన్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

తే 15-11-1976 దిన జరిగిన

బెనిఫిట్ స్కీము "డ్రా" లలో

గెలుపొందిన మెంబర్లు

గ్రూపు నెం.	డ్రా నెం	గెలుపొందినవారి నెం	పేరు
11	11 వ	58	జె. సుగుణమ్మ
12	9 వ	27	వై. సులోచనావార్డి
13	3 వ	151	పంబాగ్నుల సుందరమ్మ

14 వ గ్రూపు మొదటి "డ్రా" త్వరలో జరుపబడును. మెంబరుగా చేరండి.



తిరుపతి- శ్రీ వి నారమునిరెడ్డి

కుమారుడు

డా॥ వి. సుబ్రహ్మణ్యంరెడ్డి

యం. బి. బి. యస్.

ఉన్నతచదువుకై ఈ నెల 11 తేది అమెరికాకు వెళ్ళారు.

వారికి మా శుభాకాంక్షలు

- బంధుమిత్రులు

In the Court of the Prl District Munsif Kakinada

E P 390/1975 O S 947/1973

Between—

Andhra Bank, Kakinada

—Decree Holder

And—

Reddi Raghavamma and 4 Others —J Drs.

The undermentioned property belonging to the judgement debtors will be sold by Public Auction in the above Court on 28—12—1976 from 10-30 onwards for the realisation of the decree debt of the above named Dhr.

—SCHEDULE—

All that piece or parcel of land situate in the Village of Toorangi, Jagannaickpur, Kakinada-2 E. G. Dt more particularly described hereunder.

1)Classification: 1) Dry wet Zeroyathi Meraka, Survey No 140/4, Extent A.c 0-92 Remarks: Out of Ac. 3 03- 3723.11 sq. meters,

Boundaries : (E) Land of Revalla Veerraju, (W) Land of Vasamsetti Pothuraju, (S) Land of Reddi Suryanarayana, (N) Panta Kalava.

2) Do. Survey No. 140/4 Extent: A. c. 0 90, Out of A. c. 3-02 cents.

Boundaries : (E) Land leading to burial ground, (W) Land belonging to Raparthi Appalaraju, (S) Burial ground, (N) Land belonging to Revalla Virraju to some extant and land belonging to Reddy Suryanarayana to some extent.

The lands along with fruit bearing trees,rights of water, way and easement have to be sold in puplic auction.

D. Hr's Value : Rs 1820

Amin's Value : Rs 2730.

—L. S. SATYANARAIN

Advocate for D. Hr.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విదేశాలకు	రు 60-00

పెనుగాలిప్రళయం: 28 మంది దుర్మరణం!

27 వేల ఇళ్లు, 2 వేల పొగాకు బ్యారెన్లు నేలమట్టం: 1200 ఎకరాల తోటలు, కోళ్లఫారాలు ధ్వంసం!

గోరుచుట్టుమీద రోకలిపోటుగా వరదల వెంట తుపాను తగులుకొన్నది. నెలరోజులు కాలేదు సూళ్ళూరుపేట, గూడూరు ప్రాంతం వరద భీభత్సంతో మరభూమిగామారి. ఇప్పుడు, ఈ వారంలో నెల్లూరు-కావలి మధ్యప్రాంతం, ముఖ్యంగా కావలి పెను గాలితో కల్లోలితమైపోయింది 16 తేది రాత్రి పదకొండు - మూడు గంటలమధ్య వీచినగాలి 1927 యిపతల లేదు. యాభై ఏళ్లు గడుస్తున్నా దానిని ఈనాటికీ పెద్ద గాలివాన అంటాము; మొన్నటి గాలివాన దానికి మించిందంటున్నారు. గాలి గిర్రెత్తి వీచింది; ఒకేసారి వేయి విమానాలు ఒక్కసారి వినవచ్చిన వయని వినవచ్చింది. తలుపు సిగ్గు బిగించుకొని యింట్లో కూర్చున్నా ఆ గాలికి వూగిపోయినట్లే వచ్చింది. అంత తీవ్రంగా, తీక్షణంగా, భయంకరంగా వచ్చింది. వర్షం తక్కువ; రెండుమూడు పదన్లకంటేలేదు. ఆ గాలికి తోడు వర్షంకూడా ఎక్కువగా వుండివుంటే అది మహాప్రళయంగానే పరిణమించి వుండేది ప్రకృతి అంతవరకు కరుణించినట్లే!

ఈ గాలివానలో వందల సంవత్సరాల వయస్సు గల్గిన మహావృక్షాలు కూడా నేల కూలాయి. ఇటీవల వనమహోత్సవం జోరుగా జరిగింది; ఈ గాలివాన క్రూరంగా వనవిధ్వంసనాన్ని గావించింది! దైవ నిర్ణయంముందు, మానవ ప్రయత్నం ఎందుకూ పనికిరాదుగదా! పూరిళ్ళు, రేకుల ఇళ్ళు గాలివాటాలకు ఎగిరిపోయాయి; కూలిపోయాయి. అరటితోటలు సమూలంగా నాశనమయ్యాయి. ఆకుతోటలు నిరుపయోగమైపోయాయి. ఇటీవల నెల్లూరు టవును, పరిసరాల్లో కోళ్ళ పెంపక కేంద్రాలు పుట్టగొడుగులవలె పుట్టకొచ్చాయి ఒక్క నెల్లూరు నుండే రోజు రెండులక్షల గ్రుడ్లు ఎగుమతి అవుతున్నాయి. దీన్నిబట్టి కోళ్ళసంఖ్య ఎన్నిలక్షలుండాలో, కోళ్ళకేంద్రాలు ఎన్నివందలుండాలో వూహించుకోవచ్చు. ఆ కోళ్ళ ఫారాలు అనేకం భూస్థాపితంగా కూలిపోయాయి; వందలు వేలకోళ్ళు చచ్చాయి నష్టం చాలా ఎక్కువగానే వుంటుంది. పొగాకు బ్యారెన్లు ఎన్నో నేలమట్టమయ్యాయి. విద్యుత్ స్తంభాలు పడిపోయాయి; తీగలు చెల్లాచెదరైనాయి; నెల్లూరు టవునులోనే బుధవారం సాయంత్రంవరకు విద్యుత్ సరఫరా లేకుండాపోయింది. టెలిఫోను సర్వీసు మరీ దెబ్బతిన్నది. టవునులోనే వందల టెలిఫోన్లు పనిచేయకుండా పోయాయి; గ్రామాలలోని ఎక్స్చేంజీలన్నీ నెల్లూరుతో తెగిపోయాయి. కావలి ఒక రోజు అజ్ఞాతంలో బయటప్రపంచంతో సంబంధం కోల్పోయింది; టెలిఫోను సంబంధం ఈనాటికీ పునరుద్ధరింపబడలేదు మహావృక్షాలు రోడ్డుకడ్డంగా పడిపోయినందువల్ల ఉత్తరంగా బుధవారం సాయంత్రంవరకు రోడ్డురవాణా బంద్ అయిపోయింది. టీటన్నటి మధ్యాహ్నం ప్రాణనష్టం మొదటి అంచనా పదిమంది అని; ఇప్పుడు అది మూడురెట్లకు పెరిగింది ఇది స్థూలంగా గాలివాన కల్గించిన ఘోరం. దీనినిబట్టి 16 తేది రాత్రి నాలుగుగంటల గాలివాన ఎంత భీకరత్వాన్ని, విలయాన్ని కల్గించిందో వూహించుకోవచ్చు.

ఎక్కడ ఆపదవుంటుందో, ఎక్కడ ఆర్తనాదం వినిపిస్తుందో కలెక్టరు అర్జునరావు అక్కడవుంటారు. గాలివానకు గురైన ప్రాంతాలను ఆయన అప్పుడే చుట్టివచ్చారు. వారిచ్చిన లెక్కప్రకారం - మొత్తం, 25 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల్లూరు తాలూకా 2, కోవూరు తాలూకా 18, కావలితాలూకా 5 కాని మా వర్తమానం కావలి తాలూకాలో 8 మంది దుర్మరణంపాలయ్యారని. అల్లూరులో నలుగురుగల ఒక కుటుంబం, కొడవలూరు [illegible] గ్రామంలో ముగ్గురుగల ఒక కుటుంబం శేషంలేకుండా పోయాయి. కాలిటక్కలో ఒకబాలిక, గన్నవరం గుడిలో టీచరు మోచర్ల రామమూర్తి (41). అవుళ్ళోనే పొగాకు బ్యారెను కూలి ముగ్గురుగల కుటుంబం, పూడిదొరువులో ముగ్గురు మరణించారు నెల్లూరు తాలూకా మరణాలలో ఒకటి టవును-నవాబుపేటకుచెందిన వంటివాళ్ళ వెంకట సుబ్బమ్మ; మైపాడుకుచెందిన గద్దం పుల్లమ్మ (60) వున్నారు

కూలిపోయిన యిండ్లు యిప్పటివరకు తెలిసినలెక్క 26,500 ఇందులో కోవూరు తాలూకా 18వేలు, కావలితాలూకా 5 వేలు, నెల్లూరు తాలూకా 3500.

700 ఎకరాల అరటితోటలు, 500 ఎకరాల ఆకుతోటలు ధ్వంసమయ్యాయి. 60 గ్రామాల్లో షుమారు 2 వేల పొగాకు బ్యారెన్లు కూలిపోయాయి

నష్టం యింకా అంచనాకు అందడం లేదు; ఎన్ని కోట్లు వుంటుందో అప్పుడే చెప్పలేము.

పోయింది ఆపెట్టెలో ఎవరూ లేరుగనుక సరిపోయింది ప్యాసింజరుగా అన్ను ఆగకాని వుండి ఎనిమిది పార్సిల్ పెట్టెలు చెల్లాచెదురుగా ధ్వంసంగావున్నాయి. వాటి తర్వాత వుండిన ప్యాసింజీల పెట్టె అదిరిపోయింది. అందులోనివాడే - చనిపోయిన బెజవాడ కొండయ్య. అతనిది కందుకూరుతాలూకా ముప్పవరం అట. భార్యతో సింగరాయకొండ స్టేషన్లో రైలెక్కి, గూడూరికి ప్రయాణిస్తుండినాడు. అక్కడినుంచి తిరుపతియాత్ర వెళ్ళాలట. పెట్టెమీద పడుకొని వుండినాడు అది కుదుపుకు క్రిందపడి, పాపం-ప్రాణాలు విడిచాడు. అతని భార్యకు స్వల్పమైనగాయాలు.

మొత్తానికి ఒళ్ళు చెదరిపోయే, గుండెలదరిపోయే దారుణప్రమాదం ఇది. సాధారణంగా ఎదురెదురుగావచ్చే రైళ్ల ఢీకొనడం విన్నాం, కన్నాం. లైనుమీద నిలిచివున్న రైలును వెనకనే మరొక రైలువచ్చి గుద్దుకోవడమూ జరుగుతుంటుంది కానీ ఒకదాని వెంబడి మరొకటి మూడురైళ్ళు ఒకేలైనుమీద రావడం, ముక్కాలుగంటలోగా ఒకదానొకటి గుద్దుకోవడం ఇంతవరకెక్కడా చూడలేదు, వినలేదు.

సాధారణంగా ఒకరైలు ప్రమాదానికి గురి అయితే, ఆ రైలుగార్డు [illegible] మీద ఒక్కకిలోమీటరు వెనక్కు నడిచి, వచ్చే రైళ్ళకు డేంజరు సిగ్నలివ్వ అవుతారు. అది రైల్వే నిబంధన. కాని ఈ ప్రమాదంలో మొదటిపార్సిల్ గార్డు అలా చేయలేదు; రెండవ గూడ్సు గార్డు [illegible] పూనుకోలేదు. [illegible] ముందుకు నడిచి, ప్రమాద దృశ్యాలను తిలకించడంలో నిమగ్నమైవున్నారు.

ఒక్క దొంగబండి గార్డు [illegible] మాత్రం సమయస్ఫూర్తితో [illegible] వ్యవహరించాడు. [illegible] జరుగుతూనే అతను ఒక కి. మీ. వెనక్కునడిచి, శరవేగంతో దూసుకవస్తుండిన జయంతి ఎక్స్ప్రెస్సును అతికష్టంమీద ఆపేశాడు. అందువల్ల చాలా పెద్ద ప్రమాదం - ఊహించుకుంటే ఒళ్ళు జలదరించేంతటి ఘోర ప్రమాదం - త్రుటిలో తప్పిపోయింది ఇప్పుడు జరిగిన ప్రమాదం కంటే జరగని ప్రమాదం భయంకరమైనది, ఊహాతీతమైనది గార్డు [illegible] అభినందనీయుడు.

గూడ్సు బ్రేక్వ్యాన్లో [illegible] ఏడుమంది [illegible] టిక్కెట్లు [illegible]. దొంగల బండిలోని కొండయ్య టిక్కెట్టుతో ప్రయాణిస్తుండినాడుగనుక, అతనికి రైల్వేవారు పరిహారంగా 50 వేలరూపాయలిస్తారట

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

మైపాడు హత్యాప్రయత్నం- ఇద్దరికి శిక్షలు

6-8-76 తేది మైపాడు సర్పంచ్ శ్రీ తిక్కవరపు బలరామరెడ్డిమీద జరిగిన హత్యాప్రయత్నంలో చీమకుర్తి రామరెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి లకు చెరి నాలుగు సంవత్సరాలు శిక్ష విధిస్తూ నెల్లూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ అబ్దుల్ బారి 16 తేది తీర్పు చెప్పారు. హత్యలను ప్రోత్సహించారని జనసంఘీయులైన దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, నాగరాజుపల్లి కృష్ణయ్యల మీద తేబడిన అభియోగాలు తగిన సాక్ష్యాధారం లేదని త్రోసివేయబడినాయి.

6-8-76 తేది అర్ధరాత్రి సమయంలో తన యింటి మిద్దెమీద గదిలో పడుకొని వుండిన బలరామరెడ్డిని అతని సేద్యగాడు చీమకుర్తి రామరెడ్డి, అతనికూలి దేవరపల్లి కృష్ణారెడ్డి ముఖాలకు ముసుగులు వేసుకొనివచ్చి కత్తులతో అతనిని 19 పోట్లు పొడిచారని, బలరామరెడ్డి వారితో పెనుగులాడటంలో ముసుగులు తొలగి తమను అతను గుర్తుపట్టడంతో ఆ యిద్దరు పరారయ్యారని; వీరు జనసంఘీయులైన దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, నాగరాజుపల్లి వెంకటకృష్ణయ్యల ప్రోత్సాహంతో ఈ హత్యా ప్రయత్నానికి పూనుకున్నారని, రాజకీయకక్షతో ఈపని చేశారని ప్రాసిక్యూషను వాదం.

ఈ కేసులో ప్రాసిక్యూషనుకు అడిషనల్ పబ్లిక్ప్రాసిక్యూటరు శ్రీ పి. వెంకటరత్నం, ఆయనకు సహాయంగా శ్రీ సి. పరాంకుశరావు; ముద్దాయిలపక్షంగా శ్రీ ఎన్ రంగనాథం, శ్రీ కె. శంకరరెడ్డి వాదించారు.

ఆం. ప్ర. హౌసింగుబోర్డు - హైదరాబాదు

దరఖాస్తుల గడువు పొడిగింపు

నెల్లూరు దర్గామిట్ట గిప్సో ఫ్యాక్టరీ వెనుక, పొదలకూరు రోడ్డులో నిర్మింపబడుతున్న 178 ఇండ్లకు (ఎల్. ఐ. జి. I, ఎల్. ఐ. జి. II) దరఖాస్తులు చేసుకొను గడువు ?—12—76 తేది వరకు పొడిగింపబడింది. మునిసిపల్ ఆఫీసులోని హౌసింగ్బోర్డు సూపర్వైజర్గారివల్ల వివరాలు తెలిసికొనవచ్చును.

—సెక్రెటరి,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు.

(మొదటిపేజీ కొరవ)

నాశనంచేసి నేలలోకి కూరుకపోయింది; ఇంకా కొన్నిపెట్టెలు పట్టాలు తొలిగాయి; పట్టాలు వంకరటింకరగా తెగిపోయాయి ఈ ప్రమాదం రాత్రి 9-50 గంటలప్పుడు జరిగింది

తర్వాత మరొక ఇరవైనిముషాలకు కావలి స్టేషనునుంచి పార్సిల్ ప్యాసింజర్ను (దీన్నే 'దొంగబండి' అంటాం; రైల్వే పరిభాషలో 78 అంటారు) వదిలారు. అదీ నేరుగా పోయివచ్చి రెండవ గూడ్సును కౌగలించుకొన్నది. అది ధృతరాష్ట్ర కౌగిలేననుకోండి! ఇంజను (డీజల్ కాదు) రెండవగూడ్సు గార్డుపెట్టెలోకి చొచ్చుక

శ్రీ రంగనాథ పరబ్రహ్మణేనమః

ప్రియ భక్తాగ్రేసరులకు

——— విజ్ఞప్తి ———

నెల్లూరు పట్టణము రంగనాయకులపేటలో వేంచేసియుండు

శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి దేవస్థానంలో

ఈ దిగువ నుదహరించిన కైంకర్యములకు భక్తులనుండి చందా వసూలుచేసి, వారి గోత్రనామములతో నిర్ణయింపబడిన కైంకర్యములు జరిపించబడును. కావున ప్రియభక్తాగ్రేసరులెల్లరు ముందుకు వచ్చి, శ్రీ తల్పగిరిక్షేత్ర రంగనాధుని నిత్యపిడి కైంకర్యములో పాల్గొని, శాశ్వత పూజలు జరిపించుకొనవలసినదిగా ప్రార్థించుచున్నాము

— కైంకర్య వివరములు —

1) నిత్యార్చనసేవ, 2) తోమాలసేవ, 3) నిత్య కళ్యాణ ఉత్సవము. 4) అలంకార తిరుమంజనం (అభిషేక) సేవ, 5) వాహనసేవ, 6) పవళింపు సేవ (ఊంజల్ సేవ).

మిగిలిన వివరములను దేవస్థానం కార్యాలయమునందు తెలిసికొనవచ్చును

నెల్లూరు
తే 17-11-76 ది

ఇట్లు,
భక్తజనసేవకులు,
ఎ. కృష్ణారావు.
కార్యనిర్వహణాధికారి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)